# శ్రీ వేంకటేశ సుప్రభాతము




# శ్రీ వేంకటేశ సుప్రభాతమ్

(ఆంధ్ర టీకా తాత్పర్య సహితము)

టీకా తాత్పర్యములు వ్రాసినది

## పం. బాలకృష్ణమూర్తి



ప్రచురణ

తిరుమల తిరుపతి దేవస్థానములు,

తిరుపతి.

2003

**SRI VENKATESWARA SUPRABHATAM**

*by*

**PRATIVADI BHAYANKARA ANNA**

*Translation:*

**P. BALAKRISHNAMURTHY**

© All Rights Reserved

T.T.D. Religious Publications Series No. : 411

17th Re-print : 2003

Copies : 50,000

*Published by*

**Ajeya Kallam, I.A.S.,**
**Executive Officer,**
**Tirumala Tirupati Devasthanams,**
**Tirupati - 517 507.**

*Printed at*

Tirumala Tirupati Devasthanams Press,
Tirupati - 517 507.

# శ్రీ వేంకటేశ సుప్రభాతస్తవ మహిమ

* * *

శ్రీ వేంకటేశ సుప్రభాత స్తవ మను పేర బరగు నీ చిన్నిపొత్తము నందు సుప్రభాతము, స్తోత్రము, ప్రపత్తి, మంగళము అను నాలుగు భాగము లున్నవి. సుప్రభాతమునందు అర్చావతారమగు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని నిద్రనుండి మేల్కొలుపు స్తోత్రరూప శ్లోకములు గలవు. ప్రాతః కాలమున బ్రహ్మాది సమస్త దేవతలు నీ పరమపురుషుని యారాధనకై ద్వారమునందు పడిగాపులై వేచియున్నారని హెచ్చరించుచు, శ్రీవారి దివ్య వైభవము చాల ప్రశంసనీయముగ గొనియాడ బడుచున్నది. వేకువన లేచి దీనిని పఠించు భక్తులకు బుద్ధి ప్రసన్నతయు, పరమార్థ జ్ఞానమును గలుగు నని ఫలశ్రుతిగ జెప్పబడినది.

స్తోత్రమునందు మేలుకొలుపులచే మేలుకొన్న స్వామివారి యనంత కల్యాణగుణముల ప్రశంస చేయబడుచున్నవి. దశావతారమహిమలగు దివ్య లీలలు స్తుతింప బడుచున్నవి. కించిజ్ఞుడగు జీవుడు—సర్వజ్ఞుడు, సర్వశక్తి సమన్వితుడునగు దేవుని ప్రసన్నుని జేసికొనుటకు దేవుని కల్యాణగుణముల గొనియాడు చున్నాడు. మఱియు నీ సాంసారికబాధల దొలగించుకొను యత్నమునకై స్వామిని సాయముచేయ వేడుకొనుచున్నాడు. దేవునకును జీవునకునుగల పర్వత పరమాణుభావమున స్వామిని కొనియాడి తన్నుద్ధరింప బ్రార్థించుచున్నాడు. భగవన్మాయచే జీవుడీజన్మమున జేయు నపరాధ సహస్రములకు తానే రోసి ఈ మాయాప్రపంచమున సుఖము లవలేశ మైనను గానక, దిక్కులేక తహతహపడుచు భగవంతుని దనపై నపార కరుణా వీక్షణముల బ్రసరింపజేసి కాపాడుమని వేడుకొనుటయే స్తుత్యర్థము.

ఈ స్తోత్రము పఠించువారికి భక్తిబీజము లంకురించును. వారి వారి యంతస్తుకొలది వారు భగవదనుగ్రహమునకు బాత్రులగుదురు. భక్త్యుద్రేక మున నీయుత్తమస్తోత్రమును పఠించువారికి తన్మయత గలుగుననుటలో సంశయ మిసుమంతయు లేదు. వారి వారి చిత్తపరిపాకము ననుసరించి, వారు వారు కీర్తించు భగవన్నామములందలి భక్తివిశేషము ననుసరించియే భగవంతుడు భక్తులకు గోచరించుచుండును.

ప్రపత్తియందు జీవుడు స్వామిమహిమలం బేర్కొని యనన్యచింతనుడై ఈ దేవునికి శరణాగతుడగుచు దీనాతి దీనముగ వేడుకొనుచున్నాడు. శరణాగతరక్షణ బిరుదాంకితుడగు శ్రీవేంకటేశ్వరస్వామి తన్నాశ్రయించిన వారికి కలలలోను, అనుభవములలోను, గోచరించుచు భక్తుల కోర్కెల నొసగుచు నిజ మహిమముల దెలియజేయుచుండుట భారతీయుల కెల్లరకు దెలిసిన విషయమే. ఈ ప్రపత్తియందు జీవుడు పరిపూర్తిగా దేవునకు స్వాత్మార్పణము గావించి కింకరుడై నిజభారము దేవునిపై వైచి విశ్రాంతు డగుచున్నాడు. ఇదియే పరమభాగవత లక్షణము. ప్రహ్లాద, నారద, పరాశర, పుండరీక, వ్యాస, అంబరీష, శుక, శౌనక, భీష్మ, దాల్భ్యాదులగు పరమభాగవతులు భగవంతునికి శరణాగతులై యనన్య చింతనచే భగవత్పరాయణులై తరించిరి.

ఇక మంగళము : శరణాగతి నొందిన జీవుడు దేవునిజేరి యా దివ్య సన్నిధి నానంద మనుభవించు చున్నాడు. "హరిరేవ జగత్, జగదేవ హరిః" యని శ్రీస్వామి విశ్వరూపుడును మంగళస్వరూపుడును కావున నాతని మంగళమే జగన్మంగళమని మంగళాశాసనము చేయుచున్నాడు. విశ్వకల్యాణము పచ్చతోరణముగ నతివైభవమున నలరారు శ్రీ వేంకటేశ్వర స్వామి కరుణావీక్షణ ప్రసారమే లోకకల్యాణము. కలియుగదైవమగు శ్రీ వేంకటేశ్వరుడు మనల నందర సన్మార్గ వర్తనులచేసి రక్షించుగాక. సమస్తలోకములకు గల్యాణ మొనర్చుగాక।

కం॥ మంగళ దేవత నలమే
లుమంగను నెద దాల్చి సర్వమంగళముల నీ
లం గూర్చు వేంకటేశుడు
మంగళ మొనరించుగాక మన కందఱకున్.

శ్లో॥ మంగళం వేంకటేశాయ వాంఛితార్థ ప్రదాయినే।
వేంకటాద్రి నివాసాయ విశ్వరూపాయ మఙ్గళమ్॥

పం. బాలకృష్ణమూర్తి.

# శ్రీ వేంకటేశ సుప్రభాతమ్

కౌసల్యాసుప్రజా రామ పూర్వా సంధ్యా ప్రవర్తతే।
ఉత్తిష్ఠ నరశార్దూల కర్తవ్యం దైవ మాహ్నికమ్॥ 1

టీక : కౌసల్యాసుప్రజా, రామ; = కౌసల్యాదేవియొక్క సత్సంతానమైన ఓ శ్రీరామా: పూర్వా సంధ్యా = తూర్పుదిక్కున సంజవేళ; ప్రవర్తతే = సంభవించుచున్నది. అనగా తూరుపు తెల తెల వారుచున్నదని భావము. నరశార్దూలం = ఓ పురుషోత్తమా ; ఉత్తిష్ఠ = లెమ్ము (మేల్కొనుము) దైవం = దేవసంబంధమైన; ఆహ్నికం = పగటివేళ చేయదగిన పూజాది కార్యకలాపము; కర్తవ్యం = చేయవలయును.

తా॥ కౌసల్యాదేవి సత్సంతానమైన ఓ శ్రీ రామా। తూర్పు తెల్లవారుచున్నది. దేవపూజాది దివకృత్యములు నెరవేర్పవలయును. ఓ పురుషోత్తమా। నిద్ర మేల్కొనుము.

ఉత్తిష్ఠోత్తిష్ఠ గోవింద ఉత్తిష్ఠ గరుడధ్వజ।
ఉత్తిష్ఠ కమలాకాన్త త్రైలోక్యం మంగళం కురు॥ 2

టీక: గోవింద = ఓ గోవిందా; ఉత్తిష్ఠ, ఉత్తిష్ఠ = లే లెమ్ము (నిద్ర నుండి లెమ్ము): గరుడధ్వజ = గరుడపక్షి టెక్కెముగా గల యో స్వామీ; ఉత్తిష్ఠ = లెమ్ము: కమలాకాంత = లక్ష్మీదేవికి భర్తయైన ఓ విష్ణుమూర్తీ। ఉత్తిష్ఠ = లెమ్ము: త్రైలోక్యం = మూడు లోకములకు; మంగళం = శుభము; కురు = చేయుము.

తా॥ ఓ గోవిందా। నిద్రనుండి మేల్కొనుము. ఓ గరుడధ్వజా। వేగ లెమ్ము. ఓ కమలాపతీ। వేగ మేల్కొని ముల్లోకములకు శుభ మొనగూర్పుము.

మాత స్సమ స్తజగతాం మధుకైటభారేః
వక్షోవిహారిణి మనోహర దివ్యమూర్తే।
శ్రీస్వామిని శ్రితజన ప్రియదానశీలే
శ్రీ వేంకటేశదయితే తవ సుప్రభాతమ్॥ 3

టీక : సమస్తజగతాం = సమస్త జగములకును; మాతః = తల్లి వియు; మధుకైటభారేః = మధువు, కైటభుడను రక్కసులకు శత్రువైన విష్ణుమూర్తియొక్క; వక్షోవిహారిణి = వక్షఃస్థలమున విహరించుదానవును; మనోహర దివ్యమూర్తే = మనోహరమును, దివ్యమునగు వాకృతిగల దానవును; శ్రీస్వామిని = పూజ్యురాలగు యజమానురాలవును; శ్రితజన ప్రియదానశీలే = ఆశ్రయించిన జనులకు ప్రియములను అనగా వారి కోరికలనిచ్చు స్వభావముగలదానవును అగు; శ్రీ వేంకటేశదయితే = శ్రీ వేంకటేశ్వరునకు ప్రియురాలవైన యో లక్ష్మీదేవి। తవ = నీకు; సుప్రభాతం = శుభోదయము (అగుగాక).

తా॥ ఎల్లలోకముల గన్నతల్లివి. సదా విష్ణు వక్షఃస్థలముననుండుదానవు. మనోహరమగు సుందరాకారముగలదానవు. ఆశ్రయించినవారికి కోరిన కోర్కెల నొసగుదానవును అగు ఓ ఈశ్వరీ। శ్రీ వేంకటేశదయితా। లక్ష్మీదేవి। నీకు సుప్రభాతమగుగాక.

తవ సుప్రభాత మరవిందలోచనే
భవతు ప్రసన్న ముఖచంద్రమండలే।
విధిశంకరేంద్ర వనితాభి రర్చితే
వృషశైలనాథదయితే దయానిధే॥ 4

టీక: అరవిందలోచనే = తామరలవంటి కన్నులు గలదానా। ప్రసన్న ముఖచంద్రమండలే = చంద్రబింబముతో సమానమైన ప్రసన్న ముఖముగలదానా। విధి, శంక రేంద్ర, వనితాభిః = బ్రహ్మ, మహేశ్వ

రుడు, దేవేంద్రుడు, వీరల భార్యలగు వాణి, గిరిజ, పులోమజలచేత; అర్చితే = పూజింపబడుదానా; దయానిధే = దయకు పెన్నిధియైనదానా; వృషశైలనాథదయితే=వృషభాచలనాథుడగు శ్రీ వేంకటేశుని ప్రియురాల వగు ఓ లక్ష్మీదేవి; తవ = నీకు; సుప్రభాతం=సుప్రభాతము (అగుగాక).

తా॥ దేవీ! నీవు తామరపువ్వులవంటి కన్నులు గల దానవు. చంద్రబింబమువలె ప్రసన్నమగు నెమ్మోముగలదానవు. బ్రహ్మ, మహేశ్వర, దేవేంద్రుల భార్యలగు సరస్వతీ, పార్వతీ, శచీదేవులచే నిత్యము పూజింపబడుదానవు. దయానిధివి. వృషభాచలపతియగు శ్రీ వేంకటేశ్వరునకు ప్రియురాలవు. ఓ తల్లీ! నీకు సుప్రభాతమగుగాక.

అత్ర్యాది సప్త ఋషయస్సముపాస్య సంధ్యాం
ఆకాశసింధుకమలాని మనోహరాణి।
ఆదాయ పాదయుగ మర్చయితుం ప్రపన్నాః
శేషాద్రిశేఖరవిభో తవ సుప్రభాతమ్॥ 5

టీక: అత్ర్యాది సప్తఋషయః=అత్రిమహాముని మొదలగు సప్త ఋషులు; సంధ్యాం=ప్రాతః సంధ్యావందనమును; సముపాస్య=ఉపాసన గావించి అనగా సంధ్యవార్చి; మనోహరాణి=మనోజ్ఞములైన; ఆకాశసింధు కమలాని=ఆకాశగంగయందలి పద్మములను; ఆదాయ = గ్రహించి; పాదయుగం =(మీ) రెండుపాదములను; అర్చయితుం = పూజించుటకు; ప్రపన్నాః = భక్తిచే శరణాగతులైవచ్చి వేచియున్నారు. శేషాద్రిశేఖర విభో=శేషాద్రిశిఖరమందున్న యోవిష్ణుమూర్తీ! తవ=నీకు; సుప్రభాతం= సుప్రభాతము (అగుగాక).

తా॥ అత్రి మొదలగు సప్తర్షులు వేకువనే సంధ్యావందనము సల్పి, ఆకాశగంగయందలి మేటి తామరలను గొని నీ పాదయుగళమును పూజింపవచ్చియున్నారు. ఓ శేషాచలపతీ! నీకు సుప్రభాతమగుగాక.

పంచాననాబ్జభవ షణ్ముఖవాసవాద్యాః
త్రైవిక్రమాదిచరితం విబుధాః స్తువంతి।
భాషాపతిః పఠతి వాసరశుద్ధి మారాత్
శేషాద్రిశేఖరవిభో తవ సుప్రభాతమ్॥ 6

టీక: పంచానన, అబ్జభవ, షణ్ముఖ, వాసవాద్యాః=మహేశ్వరుడు, బ్రహ్మ, కుమారస్వామి, మహేంద్రుడు, మొదలగువారైన; విబుధాః = దేవతలు; త్రైవిక్రమాదిచరితం=(మీ) త్రివిక్రమావతారాది సంబంధమగు చరితమును; స్తువంతి = స్తోత్రము చేయుచున్నారు. భాషాపతిః = బృహస్పతి; వాసరశుద్ధిం = తిథివారనక్షత్రయోగకరణాది దినశుద్ధిని; ఆరాత్ = సమీపముననే; పఠతి = చదువుచున్నారు. శేషాద్రిశేఖరవిభో = ఓ వేంకటాచలపతీ; తవ = నీకు; సుప్రభాతం = సుప్రభాతము (అగుగాక).

తా॥ బ్రహ్మ, మహేశ్వరుడు, కుమారస్వామి, దేవేంద్రుడు మొదలగు దేవతలు నీ త్రివిక్రమావతారము మొదలగు దివ్యచరితములను స్తోత్రము చేయుచున్నారు. బృహస్పతి చేరువలో దినశుద్ధి (పంచాంగము) చదువుచున్నారు. ఓ శేషాచలపతీ! నీకు సుప్రభాతమగుగాక.

ఈషత్ప్రఫుల్ల సరసీరుహ నారికేళ
పూగద్రుమాది సుమనోహర పాలికానామ్।
ఆవాతి మంద మనిలః సహ దివ్యగంధైః
శేషాద్రిశేఖరవిభో తవ సుప్రభాతమ్॥ 7

టీక: ఈషత్ప్రఫుల్ల, సరసీరుహ, నారికేళ, పూగద్రుమాది, సుమనోహర, పాలికానాం = కొంచెముగా వికసించిన తామరలయొక్కయు, కొబ్బరి, పోక, మొదలగు చెట్లయొక్క మిక్కిలి మనోహరములైన మోవులయొక్కయు; దివ్యగంధైః సహ = దివ్యమైన పరిమళములతో గూడి; అనిలః = గాలి; మందం = మెల్లగా; ఆవాతి = వీచుచున్నది. శేషాద్రిశేఖరవిభో = ఓ శేషాచలపతీ; తవ = నీకు; సుప్రభాతం = సుప్రభాతము (అగుగాక).

తా ॥ కొద్దిగా విచ్చిన తామరపూవులయొక్కయు, కొబ్బరి, పోక, మొదలగు చెట్ల మనోహరములగు మోవులయొక్కయు, దివ్య పరిమళములతోగూడి, గాలి మెల్లగా వీచుచున్నది. ఓ శేషాచలపతీ! నీకు సుప్రభాతమగుగాక.

ఉన్మీల్య నేత్రయుగ ముత్తమపంజరస్థాః
పాత్రావశిష్ట కదళీఫల పాయసాని।
భుక్త్వా సలీల మథ కేళిశుకాః పఠంతి
శేషాద్రిశేఖరవిభో తవ సుప్రభాతమ్॥ 8

టీ: ఉత్తమపంజరస్థాః = శ్రేష్ఠములైన పంజరములందున్న; కేళిశుకాః = క్రీడార్థముంచబడిన చిలుకలు; నేత్రయుగం = రెండు కన్నులను; ఉన్మీల్య = బాగుగా తెఱచి; పాత్రావశిష్ట కదళీఫల పాయసాని = పాత్రయందు అరగించగా మిగిలిన యరటిపండ్లను, పాయసములను; భుక్త్వా = భుజించి; సలీలం = విలాసముగా; పఠంతి = పాడుచున్నవి. శేషాద్రిశేఖరవిభో = ఓ వేంకటాచలపతీ! తవ = నీకు; సుప్రభాతం = సుప్రభాతము (అగుగాక).

తా ॥ ఓ వేంకటేశ్వరస్వామీ! మేలైన పంజరములందున్న పెంపుడు చిలుకలు కన్నులుతెరచి, గిన్నెలలో అరగించగా మిగిలిన యరటిపండ్లను పాయసమును తిని విలాసముగా పాడుచున్నవి. నీకు సుప్రభాతమగుగాక.

తంత్రీప్రకర్ష మధురస్వనయా విపంచ్యా
గాయ త్యనంత చరితం తవ నారదోఽపి।
భాషాసమగ్ర మసకృ త్కరచారరమ్యం
శేషాద్రిశేఖరవిభో తవ సుప్రభాతమ్॥

టీక: నారదోఽపి = నారదమహాముని కూడ; తంత్రీప్రకర్ష మధుర స్వనయా = తంత్రులయొక్క పట్టుచే మధురమైన శబ్దముగల; విపంచ్యా = ఏడుతంతులుగల విపంచియను వీణావాద్యముచే; భాషాసమగ్రం = భాషామయమైనట్టియు, లేదా భాషచే సమగ్రమైనటువంటియు; అసకృత్కరచార రమ్యం = మాటిమాటికిని చేయాడింపుటచే మనోహరమును అగు; తవ = నీయొక్క; అనంతచరితం = తుదిలేని చరితమును, లేక అనంత = తుదిలేనివాడా। తవ = నీయొక్క; చరితం = చరితమును అనికూడ చెప్పనగును. గాయతి = గానము చేయుచున్నాడు. శేషాద్రిశేఖరవిభో = శేషాచలాధిపతీ। తవ = నీకు; సుప్రభాతం = సుప్రభాతము (అగుగాక).

తా॥ నారదమహాముని తంతుల నీడ్చి పట్టుటచే మధుర నాదము గల వీణతో గూడ భాషామయమైన నీయనంత చరితమును పలుమారు రమ్యముగా చేయాడించుచు గానము చేయుచున్నాడు. ఓ శేషాచలపతీ। నీకు సుప్రభాత మగుగాక.

భృంగావళీ చ మకరంద రసానువిద్ధ
ఝంకారగీతనినదైః సహ సేవనాయ ।
నిర్యాత్యుపాంతసరసీ కమలోదరేభ్యః
శేషాద్రిశేఖరవిభో తవ సుప్రభాతమ్ ॥ 10

టీక: భృంగావళీ చ = తుమ్మెదల గుంపు; మకరంద, రసానువిద్ధ, ఝంకారగీత నినదైః సహ = (మకరందమును) పూతేనెను పానము చేయుటవలన కలిగిన ఝంకారమను గీతశబ్దములతో; సేవనాయ = (మిమ్ము) సేవించుటకు; సరసీకమలోదరేభ్యః = తటాకములందలి తామర పూవుల మధ్యనుండి; నిర్యాతి = బయటికి వచ్చుచున్నది. శేషాద్రిశేఖర విభో = ఓ శేషాద్రినాథా। తవ = నీకు; సుప్రభాతం = సుప్రభాతము (అగుగాక)

తా॥ తుమ్మెదపిండు మకరందరసపానముచే విజృంభించిన ఝంకార గీతముల ధ్వనులతో సమీప సరస్సులందలి తామరపూవులలోనుండి వెలువడి మిమ్ము సేవించుటకు వచ్చుచున్నది. ఓ శేషాచలపతీ। నీకు సుప్రభాత మగుగాక.

యోషాగణేన వరదధ్ని విమథ్యమానే
ఘోషాలయేషు దధిమంథనతీవ్రఘోషాః ।
రోషాత్కలిం విదధతే కకుభశ్చ కుంభాః
శేషాద్రిశేఖరవిభో తవ సుప్రభాతమ్ ॥ 11

ఘోషాలయేషు = గొల్లయిండ్లయందు; యోషాగణేన = స్త్రీ జనముచేత; వరదధ్ని = శ్రేష్ఠమైన పెరుగు; విమథ్యమానే సతి = చిలుకబడిన దగుచుండగా; దధిమంథన, తీవ్ర, ఘోషాః = పెరుగుచిలుకుటవలన కల్గిన తీవ్రమైన శబ్దముగల; కకుభః = దిక్కులున్ను; కుంభాశ్చ = కడవలును; రోషాత్ = కోపమువలన; కలిం = కలహమును; విదధతే = సల్పుచున్నవి (వలెనేయున్నవి). శేషాద్రిశేఖరవిభో = శేషాద్రి పర్వతమందున్న యో విష్ణుమూర్తీ ! తవ = నీకు; సుప్రభాతం = సుప్రభాతము (అగుగాక).

తా॥ గొల్లయిండ్లలో గొల్లభామలు పెరుగు చిలుకుచున్నారు. ఆ చిలికిన చప్పుడు ప్రతిధ్వనించుచు, పెరుగు కడవలును, దిక్కులును తగవులాడుచున్నవా యనునట్లు ఘోషించుచున్నది. ఓ వేంకటాచలపతీ! నీకు సుప్రభాత మగుగాక.

పద్మేశమిత్రశతపత్రగతాళివర్గాః
హర్తుం శ్రియం కువలయస్య నిజాంగలక్ష్మ్యా ।
భేరీనినాదమివ బిభ్రతి తీవ్రనాదం
శేషాద్రిశేఖరవిభో తవ సుప్రభాతమ్ ॥ 12

టీక: పద్మేశ మిత్ర, శతపత్రగతాళివర్గాః = కమలనాథుడగు సూర్యునకు మిత్రములైన శతపత్రములను తామరపూవులందున్న తుమ్మెద పిందులు; నిజాంగలక్ష్మ్యా = తమ దేహకాంతిచేత; కువలయస్య = నల్లకలువ యొక్క; శ్రియం = కాంతిని; హర్తుం = అపహరించుటకై; భేరీనినాదమివ = భేరీనాదమును చేయునవివలెనే; తీవ్రనాదం = పెద్దధ్వనిని; బిభ్రతి = వహించుచున్నవి; శేషాద్రిశేఖరవిభో = శేషాద్రిశిఖరమందలి ఓ విష్ణుమూర్తీ! తవ = నీకు; సుప్రభాతం = సుప్రభాతము (అగుగాక).

తా॥ పద్మినీవల్లభుఁడగు సూర్యునకు మిత్రములైన తామరల యందుండు తుమ్మెదలు తమ దేహకాంతిచే కలువల నల్లని కాంతిని హరించుటకై భేరి వాయించునవి వలెనే తీవ్రనాదము చేయుచున్నవి. ఓ వేంకటాచలపతీ! నీకు సుప్రభాత మగుగాక.

శ్రీమన్నభీష్టవరదాఖిలలోకబంధో
శ్రీ శ్రీనివాస జగదేకదయైకసింధో।
శ్రీదేవతాగృహభుజాంతరదివ్యమూర్తే
శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్॥ 13

టీక: శ్రీమన్=లక్ష్మియుక్తుఁడా; అభీష్టవరద!=కోరినవరములనొసగువాఁడా; అఖిలలోకబంధో!=సమస్తలోకములకు బంధువైనవాఁడా! శ్రీ శ్రీనివాస!=పూజ్యురాలైన లక్ష్మిదేవికి నివాసస్థలమైనవాఁడా! జగదేకదయైక సింధో=జగమునందంతటను (జగత్తుకంతటికిని) అద్వితీయుఁడవైన (ఒక్కఁడవేయైన) దయాసముద్రుఁడా; శ్రీదేవతాగృహ భుజాంతరదివ్యమూర్తే!=లక్ష్మిదేవికి నివాసమైన భుజాంతరము (వక్షము) చేత మనోహరమైన యాకృతి గలవాఁడా; శ్రీ వేంకటాచలపతే=ఓ సంపద్యుక్త వేంకటాచలపతీ; తవ=నీకు; సుప్రభాతం=సుప్రభాతము (అగుగాక)

తా॥ శ్రీమంతుఁడవగు నో వేంకటాచలపతీ! కోరిన వరములనెల్ల నొసగువాఁడవు. సకలలోకబాంధవుఁడవు. పూజ్యురాలగు లక్ష్మిదేవికి నివాసస్థానమైనవాఁడవు. జగత్తులో నీవే దయానిధివి. లక్ష్మిదేవికి నివాసమగు పెన్నురముచే మనోహరమగు మూర్తి గలవాఁడవు స్వామీ! నీకు సుప్రభాత మగుగాక.

శ్రీస్వామిపుష్కరిణికాఽఽప్లవ నిర్మలాంగాః
శ్రేయోఽర్థినో హరవిరించిసనందనాద్యాః॥
ద్వారే వసంతి వరవేత్రహతోత్తమాంగాః
శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్॥ 14

టీక : శ్రీస్వామిపుష్కరిణికాఽఽప్లవ నిర్మలాంగాః=శ్రీస్వామి పుష్కరిణియందు మునుగుటచే నిర్మలమైన దేహముగలవారై; శ్రేయోఽర్థినః=శ్రేయస్సు కోరువారగుచు; హరవిరించి, సనందనాద్యాః=ఈశ, బ్రహ్మ, సనందనాదులు; వరవేత్రహతోత్తమాంగాః=(ద్వారపాలకులచే) శ్రేష్ఠములైన పేముబెత్తములచే గొట్టబడిన శిరములు గలవారగుచు; ద్వారే=ద్వారమునందు; వసంతి=వేచియున్నారు. శ్రీ వేంకటాచలపతే= ఓ వేంకటాచలపతీ; తవ=నీకు సుప్రభాతం=సుప్రభాతము (అగుగాక).

తా॥ బ్రహ్మ, మహేశ్వరుడు, సనందనమహర్షి మొదలగు వారందరును, శ్రేయస్సుకొరకు శ్రీ స్వామి పుష్కరిణియందు మునిగి నిర్మలదేహులై వచ్చి తలలపై బెత్తపుదెబ్బలను తినుచు, వాకిట వేచియున్నారు. ఓ వేంకటాచలపతీ! నీకు సుప్రభాతమగుగాక.

శ్రీ శేషశైల గరుడాచల వేంకటాద్రి
నారాయణాద్రి వృషభాద్రి వృషాద్రిముఖ్యామ్ ।
ఆఖ్యాం త్వదీయవసతే రనిశం వదంతి
శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్॥ 15

టీక: త్వదీయవసతేః=నీ నివాసమునకు; శ్రీ శేషశైల, గరుడాచల, వేంకటాద్రి, నారాయణాద్రి, వృషభాద్రి, వృషాద్రిముఖ్యాం=శేషాచలమని గరుడాచలమని, వేంకటాద్రి, లేక వేంకటాచలమని, నారాయణాద్రియని, వృషభాద్రియని వృషాద్రియని, ముఖ్యాం=మొదలుగాగల; ఆఖ్యాం=నామములను; అనిశం=ఎల్లప్పుడును; వదంతి=నుడువుచున్నారు. శ్రీవేంకటాచలపతే=శ్రీవేంకటాచలపతీ; తవ=నీకు; సుప్రభాతం=సుప్రభాతము (అగుగాక).

తా॥ ఓ వేంకటాచలపతీ! నీ నివాసమగు ఈ తిరుమల కొండను శేషాద్రి, గరుడాచలము, వేంకటగిరి, నారాయణగిరి, వృషభాచలము, వృషాద్రి మొదలగు నామములతో పేర్కొందురు. నీకు సుప్రభాత మగుగాక.

సేవాపరాః శివసురేశకృశానుధర్మ
రక్షోఽంబునాథ పవమాన ధనాధినాథాః ।
బద్ధాంజలి ప్రవిలసన్నిజశీర్షదేశాః
శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్ ॥ 16

టీక: శివ, సురేశ, కృశాను, ధర్మ, రక్షః, అంబునాథ, పవమాన ధనాధినాథాః = ఈశ్వరుడు, దేవేంద్రుడు, అగ్ని, యమధర్మరాజు, నైఋతి, వరుణుడు, వాయువు, కుబేరుడునగు నష్టదిక్పాలురును; బద్ధాంజలి ప్రవిలసన్నిజశీర్షదేశాః = (నమస్కారమునకై) కూర్పబడినవై మోడ్పుంచే ప్రకాశించు శిరోభాగములుగలవారై అనగా నంజలుల శిరమున దాల్చువారగుచు; సేవాపరాః = (మీకు) సేవచేయుటయందాసక్తిగలవారై (యున్నారు). శ్రీ వేంకటాచలపతే = శ్రీ వేంకటాచలపతీ। తవ = నీకు; సుప్రభాతం = సుప్రభాతము (అగుగాక).

తా॥ ఈశ్వరుడు, ఇంద్రుడు, అగ్ని, యముడు, నిర్ఋతి, వరుణుడు, వాయువు, కుబేరుడునగు నెనిమిదిమంది దిక్పాలకులును నీ సేవకై శిరములందు కేల్మోడ్చి వేచియున్నారు. ఓ వేంకటాచలపతీ! నీకు సుప్రభాతమగుగాక.

ధాటీషు తే విహగరాజ మృగాధిరాజ
నాగాధిరాజ గజరాజ హయాధిరాజాః ।
స్వస్వాధికార మహిమాధిక మర్థయంతే
శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్ ॥ 17

టీక: తే = నీయొక్క; ధాటీషు = గమనములందు (వాహ్యాళులందు) విహగరాజ, మృగాధిరాజ, నాగాధిరాజ, గజరాజ, హయాధిరాజాః = శ్రీవైనతేయుడు మొదలగువారు, గరుడుడు, సింహము, ఆదిశేషుడు, ఐరావతము, ఉచ్చైఃశ్రవము అనునవి; స్వస్వాధికారమహిమాధికం = వారి వారి యధికారము, మహిమ మొదలగు వానిని; అర్థయంతే = ప్రార్థించుచున్నారు. శ్రీ వేంకటాచలపతే = ఓ వేంకటాచలపతీ; తవ = నీకు; సుప్రభాతం = సుప్రభాతము (అగుగాక).

తా॥ ఓ వేంకటాచలపతీ! నీవాహ్యాళులందు గరుడుడు, సింహము. ఆదిశేషుడు. గజేంద్రుడు, తురగేంద్రుడును వారి వారి యధికార మహిమాదికమును యాచించుచున్నారు. ఓ స్వామీ! నీకు సుప్రభాత మగుగాక.

సూర్యేందుభౌమబుధవాక్పతి కావ్యసౌరి
స్వర్భాను కేతు దివిషత్పరిషత్ప్రధానాః ।
త్వద్దాసదాసచరమావధిదాసదాసాః
శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్ ॥ 18

టీక: సూర్యేందు, భౌమ, బుధ, వాక్పతి, కావ్య, శౌరి, స్వర్భాను, కేతు, దివిషత్పరిషత్ప్రధానాః=సూర్యుడు, చంద్రుడు, అంగారకుడు, బుధుడు, గురుడు, శుక్రుడు, శని, రాహువు, కేతువు, అను దేవసభలోని ప్రధానులు (నవగ్రహములు): త్వద్దాస, దాస, చరమావధి దాసదాసాః= తమ దాసులకు, దాసులలో కడపటి మేరనున్న దాసులకు దాసులై (యున్నారు) శ్రీవేంకటాచలపతే=ఓ వేంకటాచలపతీ! తవ=నీకు; సుప్రభాతం=సుప్రభాతము (అగుగాక).

తా॥ ఓ స్వామీ! సూర్యుడు, చంద్రుడు, అంగారకుడు, బుధుడు, బృహస్పతి, శుక్రుడు, శని, రాహువు, కేతువు, అను దేవసభా ప్రధానులగు నవగ్రహములును, మీదాస దాస చరమావధి దాసానుదాసులై యున్నారు. ఓ వేంకటాచలపతీ! నీకు సుప్రభాత మగుగాక.

త్వత్పాదధూళిభరితస్ఫురితోత్తమాంగాః
స్వర్గాపవర్గనిరపేక్షనిజాంతరంగాః ।
కల్పాగమాఽఽకలనయాఽఽకులతాం లభంతే
శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్ ॥ 19

టీక: త్వత్పాద, ధూళి, భరిత, స్ఫురితో త్తమాంగాః = మీ పాద రేణువులతో నిండి ప్రకాశించు శిరములుగలవారు, అనగా (మీ పాద సేవకులు) స్వర్గాపవర్గ నిరపేక్ష నిజాంతరంగాః = స్వర్గము, మోక్షము, వీనియందు అపేక్షలేని మనసుగలవారై; కల్పాగమాకలనయా = మరొక కల్పము వచ్చునను భావనచేత; ఆకులతాం = వ్యాకులతను; లభంతే = పొందుచున్నారు. శ్రీవేంకటాచలపతే = ఓ వేంకటేశ్వరస్వామీ! తవ = నీకు; సుప్రభాతము = సుప్రభాతము (అగుగాక).

తా॥ వేంకటాచలపతీ! నీ పాదధూళిని శిరమున ధరింప గల్గినవారు, స్వర్గమోక్షములనుగూడ నొల్లక మరొక కల్పము వచ్చునను నూహచే వ్యాకులపడుచుందురు. ఈ శ్వేతవరాహ కల్పము తర్వాత నీ కొండయం దీ దేవుని కింత మహిమ యుండ దనియు, ఈ కల్పమునందే మిక్కిలి గొప్పమహిమ కలదనియు పురాణములందు ప్రసిద్ధము (ఒక కల్పము కొన్ని లక్షల సంవత్సరముల కాలము): ఓ వేంకటాచలపతీ! నీకు సుప్రభాత మగుగాక.

త్వద్గోపురాగ్రశిఖరాణి నిరీక్షమాణాః
స్వర్గాపవర్గపదవీం పరమాం శ్రయంతః ।
మర్త్యా మనుష్యభువనే మతి మాశ్రయంతే
శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్ ॥ 20

టీక: మర్త్యాః = మనుజులు; పరమాం = ఉత్కృష్టమైన; స్వర్గాపవర్గపదవీం = స్వర్గలోకమార్గమును, మోక్షమార్గమును; శ్రయంతః = పొందుచున్నవారగుచు; త్వద్గోపురాగ్రశిఖరాణి = మీ దేవాలయ గోపురాగ్రశిఖరములను; నిరీక్షమాణాః = చూచుచున్నవారై; మనుష్యభువనే = మనుష్యలోకమునందు (నివసింప); మతిం = బుద్ధిని; ఆశ్రయంతే = పొందుచున్నారు. శ్రీవేంకటాచలపతే = ఓ వేంకటాచలపతీ! తవ = నీకు; సుప్రభాతం = సుప్రభాతము (అగుగాక).

తా॥ స్వర్గమోక్షములకు పోవువారుకూడ శ్రీవలో మీ దేవాలయ గోపుర శిఖరములను జూచి యానంద పారవశ్యమున స్వర్గమోక్షముల నొల్లక. ఈ మానవలోకముననే మిమ్ముల సేవించు భాగ్యముకలుగ గలదని ఇందే పుట్టగోరుచుందురు. ఓ వేంకటాచలపతీ! నీకు సుప్రభాత మగుగాక.

శ్రీ భూమినాయక దయాదిగుణామృతాబ్ధే
దేవాధిదేవ జగదేక శరణ్యమూర్తే।
శ్రీమన్ననంత గరుడాదిభి రర్చితాంఘ్రే
శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్॥ 21

టీక: శ్రీభూమినాయక=శ్రీదేవికిని, భూదేవికిని నాయకుడవైనవాడా! దయాదిగుణామృతాబ్ధే=దయ మొదలైన సుగుణములకు సుధాసాగరము వంటివాడా! దేవాధిదేవ=దేవతలకెల్ల ప్రధానదేవుడా! శ్రీమన్=సంపద్యుక్తుడైనవాడా! అనంతగరుడాదిభిః=అనంతుడు (ఆదిశేషుడు) గరుడుడు, విష్వక్సేనుడు మొదలగువారిచేత; అర్చితాంఘ్రే=పూజింపబడిన పాదములుగలవాడా; శ్రీవేంకటాచలపతే=ఓ వేంకటాచలపతీ! తవ=నీకు; సుప్రభాతం=సుప్రభాతము (అగుగాక).

తా॥ ఓ దేవదేవా! వేంకటాచలపతీ! శ్రీ భూదేవులకు నాయకుడవు. దయాదిగుణములకు పాలసముద్రమువంటివాడవు. ఈ లోకమునకంతటికిని నీవొక్కడవే శరణ్యుడవు. అనంత గరుడాదులచే బూజింపబడు పాదములుగలవాడవు. శ్రీమంతుడవు. ఓ స్వామీ! నీకు సుప్రభాత మగుగాక.

శ్రీ పద్మనాభ పురుషోత్తమ వాసుదేవ
వైకుంఠ మాధవ జనార్దన చక్రపాణే।
శ్రీవత్సచిహ్న శరణాగతపారిజాత
శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్॥ 22

టీక: శ్రీపద్మనాభ, పురుషోత్తమ, వాసుదేవ, వైకుంఠ, మాధవ, జనార్దన, చక్రపాణే=ఓ పద్మనాభ, పురుషోత్తమ, వాసుదేవ, వైకుంఠ, మాధవ, జనార్దన, చక్రపాణీ; శ్రీవత్సచిహ్న=శ్రీవత్సమను పుట్టుమచ్చ గలవాడా; శరణాగతపారిజాత=శరణుజొచ్చినవారికి పారిజాతము కల్పవృక్షము వంటివాడా। శ్రీవేంకటాచలపతే=ఓ వేంకటాచలపతీ! తవ=నీకు; సుప్రభాతం=సుప్రభాతము (అగుగాక).

ఓ పద్మనాభా। పురుషోత్తమా। వాసుదేవా। వైకుంఠా। మాధవా। ఓ జనార్దనా। చక్రపాణీ। శ్రీవత్సచిహ్న। శరణార్థులకు పారిజాతమువంటివాడా। శ్రీ వేంకటాచలపతీ। నీకు సుప్రభాతమగుగాక.

కందర్పదర్పహరసుందరదివ్యమూర్తే
కాంతాకుచాంబురుహకుట్మలలోలదృష్టే ।
కల్యాణనిర్మలగుణాకర దివ్యకీర్తే
శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్ ॥ 23

టీక: కందర్ప దర్పహర, సుందర దివ్యమూర్తే=మన్మథుని దర్పమును హరించు సుందరమైన దివ్యాకృతిగలవాడా। అనగా (మన్మథునికంటె సుందరమగు ఆకారము గలవాడా। అభిప్రాయము); కాంతా కుచాంబురుహ కుట్మలలోల దృష్టే=ప్రియురాలి తామర మొగ్గలవంటి కుచములయందు ఆసక్తమైన దృష్టిగలవాడా। కల్యాణనిర్మల గుణాకర దివ్యకీర్తే=శుభకరమైన నిర్మల గుణములకు స్థానమగు దివ్యకీర్తిగలవాడా। శ్రీవేంకటాచలపతే=శ్రీవేంకటాచలపతీ। తవ=నీకు; సుప్రభాతం=సుప్రభాతము (అగుగాక).

తా॥ మన్మథుని దర్ప మడంపజాలు సుందరమూర్తీ। తామర మొగ్గలవంటి ప్రియురాలి స్తనములందు ప్రసరించు చూపులుగలవాడా। అనంతకల్యాణ నిర్మల గుణములకు తావలమైనవాడా। దివ్యకీర్తిగలవాడా। ఓ వేంకటాచలపతీ। నీకు సుప్రభాతమగుగాక.

మీనాకృతే కమఠ కోల నృసింహ వర్ణిన్
స్వామిన్ పరశ్వథతపోధన రామచంద్ర ।
శేషాంశరామ యదునందన కల్కిరూప
శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్ ॥ 24

టీ : మీనాకృతే=మత్స్యాకారము ధరించిన యో స్వామీ ! కమఠ=కూర్మమూర్తీ ! కోల=వరాహమూర్తీ ! నృసింహ=నారసింహమూర్తీ ! వర్ణిన్=బ్రహ్మచారి రూపముననున్న త్రివిక్రమ స్వరూపా ! స్వామిన్=ఓ స్వామీ ! పరశ్వథ తపోధన=పరశువుగల తాపసీ ! అనగా పరశురామా ! రామచంద్ర=శ్రీరామా ! శేషాంశరామ=ఆదిశేషావతారమగు నో బలరామా ! యదునందన=శ్రీకృష్ణా; కల్కిరూప=ఓ కల్క్యవతారా ! శ్రీవేంకటాచల పతే=(దశావతార స్వరూపుడవగు) ఓ వేంకటాచలపతీ ! తవ=నీకు; సుప్రభాతం=సుప్రభాతము (అగుగాక).

తా ॥ ఓ స్వామీ ! నీవు మత్స్యము (చేప), కూర్మము (తాబేలు), వరాహము (పంది), నరసింహము, వామనుడు, పరశురాముడు, శ్రీరాముడు, బలరాముడు, శ్రీ కృష్ణుడు, కల్కియను పదియవతారముల లోకోద్ధరణమునకై దాల్చినవాడవు. శ్రీ వేంకటాచలపతీ ! నీకు సుప్రభాత మగుగాక.

ఏలా లవంగ ఘనసార సుగంధి తీర్థం
దివ్యం వియత్సరితి హేమఘటేషు పూర్ణమ్ ।
ధృత్వాఽద్య వైదికశిఖామణయః ప్రహృష్టాః
తిష్ఠంతి వేంకటపతే తవ సుప్రభాతమ్ ॥ 25

టీక : వైదికశిఖామణయః=వేదవిదులైన బ్రాహ్మణోత్తములు; ఏలా లవంగ, ఘనసార, సుగంధి=ఏలకులు, లవంగములు, పచ్చకర్పూరము వీనిచేత పరిమళభరితమైన; దివ్యం=మనోజ్ఞమైన; తీర్థం=జలమును; వియత్సరితి=ఆకాశగంగనుండి; హేమఘటేషు=బంగారు కలశములలో; పూర్ణం=నిండుగా; ధృత్వా=ధరించి; ప్రహృష్టాః=మిక్కిలి హర్షించుచున్నవారై; అద్య=ఇప్పుడు; తిష్ఠంతి=వేచియున్నారు; వేంకటపతే=ఓ వేంకటాచలపతీ ! తవ=నీకు; సుప్రభాతం=సుప్రభాతము (అగుగాక)

తా॥ వైదికోత్తములు ఏలకులు, లవంగములు, పచ్చకర్పూరము, వీనిచే సువాసితమైన, దివ్యమైన, యాకాశగంగ నీటిని బంగారు కడవల నింపుగ తెచ్చి మీ యారాధనకై సంతోషముతో వేచియున్నారు. ఓ వేంకటాచలపతీ! నీకు సుప్రభాత మగుగాక.

భాస్వానుదేతి వికచాని సరోరుహాణి
సంపూరయంతి నినదైః కకుభో విహాంగాః ।
శ్రీ వైష్ణవా స్సతతమర్థితమంగళా స్తే
ధామాశ్రయంతి తవ వేంకట సుప్రభాతమ్ ॥ 26

టీక: భాస్వాన్=సూర్యభగవానుడు; ఉదేతి=ఉదయించు చున్నాడు; సరోరుహాణి=కమలములు; వికచాని=వికసించినవి; విహంగాః=పక్షులు; నినదైః=శబ్దములచే; కకుభః=దిక్కులను; సంపూరయంతి=నింపు చున్నవి; శ్రీవైష్ణవాః=శ్రీవైష్ణవులు; సతతం=ఎల్లప్పుడును; అర్థిత మంగళాః=శుభముల నర్థించుచున్నవారై; తే=నీ యొక్క; ధామ=దివ్య సన్నిధిని; ఆశ్రయంతి=ఆశ్రయించుచున్నారు; వేంకట=వేంకటేశ్వర స్వామీ! తవ=నీకు; సుప్రభాతం=సుప్రభాతము (అగుగాక).

తా॥ ఓ వేంకటాచలపతీ! సూర్యుడుదయించుచున్నాడు. తామరలు వికసించుచున్నవి. పక్షులు కలకల శబ్దములచే నల్దిక్కుల నింపుచున్నవి. శ్రీవైష్ణవులు మంగళముల గోరుచు సన్నిధిలో వేచియున్నారు. స్వామీ! నీకు సుప్రభాత మగుగాక.

బ్రహ్మాదయ స్సురవరా స్సమహర్షయ స్తే
సంతస్సనందనముఖా స్త్వథ యోగివర్యాః ।
ధామాంతికే తవ హి మంగళవస్తుహస్తాః
శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్ ॥ 27

టీక: తే=ప్రసిద్ధులైన; బ్రహ్మాదయః=బ్రహ్మ మొదలైన; సురవరాః=దేవోత్తములు; సమహర్షయః=మహర్షులతోగూడినవారును; అథ=మఱియు; సంతః=సత్పురుషులగు; సనందనముఖాః=సనందన ప్రముఖులగు; యోగివర్యాః=యోగివర్యులును; తవ=నీ యొక్క; ధామాంతికే=ఆలయసమీపమున; మంగళవస్తుహస్తాః=పూజార్హములగు కోరనవస్తువులు హస్తములందు గలవారై (యున్నారు). శ్రీవేంకటాచలపతే=ఓ వేంకటాచలపతీ; తవ=నీకు; సుప్రభాతం=సుప్రభాతము (అగుగాక).

తా॥ ఓ వేంకటేశా! బ్రహ్మ మొదలగు దేవతలందరును, ఋషీశ్వరులును, సనందనుడు మొదలగు యోగీశ్వరులును, మంగళములగు వస్తువులను కేలబూని నీ సన్నిధిచేరువ వేచి యున్నారు. స్వామీ! నీకు సుప్రభాతమగుగాక.

లక్ష్మీనివాస నిరవద్యగుణైకసింధో
సంసారసాగరసముత్తరణైకసేతో।
వేదాంతవేద్యనిజవైభవ భక్తభోగ్య
శ్రీవేంకటాచలపతే తవ సుప్రభాతమ్॥ 28

టీక: లక్ష్మీనివాస=లక్ష్మీదేవికి నివాసస్థానభూతుడా; నిరవద్యగుణైకసింధో=దోషరహితములగు కల్యాణగుణములకు సముద్రమువంటివాడా! సంసారసాగర సముత్తరణైకసేతో=సంసారమను సముద్రము దాటుటకు ముఖ్యమైన వంతెనవంటివాడా! వేదాంతవేద్య నిజవైభవ=వేదాంతముచే అనగా ఉపనిషదాదులచే దెలిసికొనదగిన నిజవైభవముగలవాడా! భక్తభోగ్య=భక్తులచే అనుభవింపబడువాడా! శ్రీవేంకటాచలపతే=ఓ శ్రీనివాసా! తవ=నీకు; సుప్రభాతం=సుప్రభాతము (అగుగాక).

తా॥ ఓ శ్రీనివాసా! కల్యాణగుణసాగరా! నీవు ఈ సంసార సముద్రమును దాటుటకు వంతెనవంటివాడవు. ఉపనిషత్తులచే తెలిసికొనదగిన వైభవముగలవాడవు. ఓ భక్తభోగ్యా! వేంకటాచలపతీ! నీకు సుప్రభాత మగుగాక.

ఇత్థం వృషాచలపతే రిహా సుప్రభాతం
యే మానవాః ప్రతిదినం పఠితుం ప్రవృత్తాః ।
తేషాం ప్రభాతసమయే స్మృతి రంగభాజాం
ప్రజ్ఞాం పరార్థసులభాం పరమాం ప్రసూతే ॥ 29

టీక: ఇత్థం=ఈ విధముగా: వృషాచలపతేః=వేంకటాచలపతికి; ఇహ=ఈ ప్రాతఃకాలమున, లేక యీ లోకమున; సుప్రభాతం=సుప్రభాతస్తవమును; యే మానవాః=ఏ మనుజులు; ప్రతిదినం=ప్రతిదినమును; పఠితుం=చదువుటకు; ప్రవృత్తాః=ప్రవృత్తులగుచున్నారో; తేషాం=ఆ పాఠకులగు అంగభాజాం=దేహులకు, అనగా భక్తులకు; స్మృతిః=ఈ వేంకటేశస్మరణము; పరార్థ సులభా =పరమార్థ ప్రదమగు; పరమాం=శ్రేష్ఠమగు; ప్రజ్ఞాం=ప్రజ్ఞను; ప్రభాతసమయే=ప్రాతఃకాలమున; ప్రసూతే=కలుగజేయుచున్నది.

తా॥ ప్రొద్దుటివేళ ఈ సుప్రభాత స్తోత్రమును ఏ మానవులు ప్రతిదినమును భక్తితో చదువుదురో వారికి వేంకటేశ స్మరణము సులభముగా మోక్షమునందించు పరమ ప్రజ్ఞను కలుగజేయును.

# శ్రీ వేంకటేశ స్తోత్రమ్

కమలాకుచచూచుక కుంకుమతో
నియతారుణితాతుల నీలతనో।
కమలాయతలోచన లోకపతే
విజయీ భవ వేంకటశైలపతే॥ 1

టీక: కమలాకుచచూచుక కుంకుమతః=శ్రీదేవియొక్క చను మొనలయందలి కుంకుమపూపురంగువలన; నియతారుణితాతులనీలతనో=నియమముగా నెఱ్ఱగాచేయబడిన సాటిలేని నల్లని శరీరము గలవాడా! (ఓకృష్ణా); కమలాయతలోచన=తామరరేకులవలె నిడుపైన కన్నులు గలవాడా; లోకపతే=జగన్నాయకా! వేంకటశైలపతే=ఓ వేంకటాచలపతీ; విజయీభవ=జయశీలుడవుకమ్ము.

తా॥ ఓ వేంకటాచలపతీ! శ్రీదేవి చను మొనల కుంకుమ పూతవలన నెఱ్ఱనైన నీలశరీరము గలవాడవు. తామర పూరేకుల వలె నిడుపైన కన్నులు గలవాడవు. ఓ జగన్నాయకా! స్వామీ! నీకు జయము జయము.

సచతుర్ముఖ షణ్ముఖ పంచముఖ
ప్రముఖాఖిలదైవతమౌళిమణే।
శరణాగతవత్సల సారనిధే
పరిపాలయమాం వృషశైలపతే॥ 2

టీక: సచతుర్ముఖ షణ్ముఖ పంచముఖ ప్రముఖాఖిలదైవతమౌళిమణే=బ్రహ్మతోగూడిన కుమారస్వామి, మహేశ్వరుడు, మొదలైన సమస్తదేవతలకు తలమానికమైనవాడా; శరణాగతవత్సల=శరణుకోచ్చిన వారియందు వాత్సల్యము గలవాడా; సారనిధే=బలమునకు నిధానమైనవాడా! హేవృషశైలపతే=ఓ వృషభాచలనాథా, ఓ వేంకటాచలపతీ! మాం=నన్ను; పరిపాలయ=కాపాడుము; రక్షింపుము.

తా॥ బ్రహ్మ, శివుడు, కుమారస్వామి మొదలగు సమస్త దేవతలకు తలమానికము వంటివాడవు. శరణుజొచ్చిన వారిని ప్రీతితో బ్రోచువాడవు. సారనిధివి, ఓ వేంకటాచలపతీ! నన్ను రక్షింపుము.

అతివేలతయా తవ దుర్విషహై
రనువేలకృతై రపరాధశతైః।
భరితం త్వరితం వృషశైలపతే
పరయా కృపయా పరిపాహి హరే॥ 3

టీక: అతివేలతయా=హద్దును మించునట్లుగా; తవ=నీకు; దుర్విషహైః=సహింపరానటువంటి; అనువేలకృతైః=ఎల్లప్పుడు నాచరింపబడిన; అపరాధశతైః=పెక్కునేరములచేత; భరితం=పూర్ణుడవైనటువంటినన్ను; త్వరితం=త్వరతోగూడినటువంటినన్ను; (మాం=నన్ను); వృషశైలపతే=ఓ వేంకటేశా; హరే=ఓ శ్రీహరీ; పరయా=ఉత్కృష్టమైన; కృపయా=దయచేత; పరిపాహి=సంరక్షింపుము.

తా॥ ఓ శ్రీహరీ! హద్దుమీరి సైపరాని యపరాధముల పెక్కింటిని పలుమారు గావించితిని. ఓ వేంకటాచలపతీ! మిక్కిలి దయతో నీ దుష్టుని త్వరగా గాపాడుము.

అధివేంకటశైల ముదారమతే
ర్జనతాభిమతాధికదానరతాత్।
పరదేవతయా గదితా న్నిగమైః
కమలాదయితా న్న పరం కలయే॥ 4

టీక: అధివేంకటశైలం=వేంకటాచలమందు; ఉదారమతేః=ఉదారమైన దానపరమైన బుద్ధిగలిగినటువంటినన్ను; జనతాభిమతాధికదానరతాత్=జనసమూహముయొక్క కోరికలను అధికముగానిచ్చుట యందాసక్తుడైనటువంటిన్ని; నిగమైః=వేదములచేత; పరదేవతయా=శ్రేష్ఠదైవముగా; గదితాత్=పేర్కొనబడినటువంటిన్ని; కమలాదయితాత్=శ్రీపతియైన వేంకటేశునికంటె; పరం=ఇతరమును; న కలయే=కొలుచుటలేదు, ఎఱుగను.

తా॥ ఓ స్వామీ! జనులు కోరినదానికన్న ఎక్కువ వరములిచ్చు ఉదారమతివి. నిన్ను వేదములు పరమదైవముగా కొనియాడుచున్నవి. వేంకటాచలపతియగు ఓ లక్ష్మీపతీ! నీకంటె నన్యు నేనొల్లను.

కలవేణురవావశ గోపవధూ
శతకోటివృతాత్స్మరకోటిసమాత్ ।
ప్రతివల్లవికాభిమతాత్సుఖదాత్
వసుదేవసుతాన్న పరం కలయే ॥ 5

టీక: కలవేణురవావశ గోపవధూ శతకోటివృతాత్=మనోహరమైన వేణునాదముచే పరవశలగు గోపికాసహస్రములచే చుట్టుకొనబడినటు వంటివి; స్మరకోటిసమాత్=కోటిమన్మథులతో సమానుడై నటువంటివి; సుఖదాత్=సుఖమునొసంగు నటువంటివి; ప్రతివల్లవికాభిమతాత్=ఒక్కొక్క గోపికాస్త్రీకిని ప్రియుడై నటువంటివి; వసుదేవసుతాత్=వసుదేవపుత్రుడైన శ్రీకృష్ణునికంటె; పరం=అన్యమును; న కలయే=ఎఱుగను.

తా॥ ఓ గోపాలస్వామీ! మనోహరమగు నీ వేణుగానముచే పరవశులై గోపికలు వేనవేలు నిన్ను చుట్టిముట్టియుందురు. కోటి మన్మథ లావణ్యముగల్గి గోపికల కొక్కొక్కరికిని ప్రియముగ మెలగి సుఖము నొసంగుచుందువు. ఓ వాసుదేవా! నీకంటె నన్యము నేనెఱుంగను,

అభిరామగుణాకర దాశరథే
జగదేకధనుర్ధర ధీరమతే ।
రఘునాయక రామ రమేశ విభో
వరదో భవ దేవ దయాజలధే ॥ 6

టీక: అభిరామగుణాకర=మనోహరమైన సుగుణములకు స్థానమైనవాడా! దాశరథే=శ్రీరామా! జగదేక ధనుర్ధర=లోకమునకంతటికిని ముఖ్యుడవైన ధనుర్ధరుడగు వీరాగ్రేసరా! ధీరమతే=ధైర్యముగలవాడా! రఘునాయక=రఘువంశ శ్రేష్ఠుడా; రామ=ఓ శ్రీరామా! రమేశా=విష్ణుమూర్తీ; విభో=సర్వవ్యాపీ! దయాజలధే=కరుణకు సముద్రమువంటివాడా! దేవ=ఓ స్వామీ! వరదోభవ=వరముల నిచ్చువాడవుకమ్ము.

తా॥ ఓ వేంకటేశ్వరా! కల్యాణగుణములకు తావైన ఓ దాశరథీ! నీవు జగదేక ధనుర్ధారివి. రఘునాయకా! రామా! లక్ష్మీపతీ! దయాసముద్రా! ఓ స్వామీ! దేవదేవా! వరముల నొసగి మమ్ము కాపాడుము.

అవనీతనయాకమనీయకరం
రజనీకరచారుముఖాంబురుహమ్ ।
రజనీచరరాజతమోమిహిరం
మహనీయమహం రఘురామమయే ॥ 7

టీక: అవనీతనయాకమనీయకరం=సీతాదేవిచేతఁ గోరఁబడిన హస్తము కలవాడును, లేక సీతకిష్టమైనదానిని చేయువాడును; రజనీకర చారు ముఖాంబురుహం=నిశాకరుడైన చంద్రునివలె నందమగు ముఖకమలము గలవాడును; రజనీచర రాజతమోమిహిరం=రాత్రించరులగు రాక్షసులకు రాజగు రావణుఁడను అంధకారమునకు సూర్యునివంటివాడును; మహనీయం=మహాత్ముడునగు; రఘురామం=రాఘవుడగు శ్రీరాముని; అహం=నేను; అయే=పొందుచున్నాను; శరణుపొందుచున్నాను.

తా॥ భూదేవికూతురగు సీతాదేవికి మిక్కిలి నచ్చిన యందగాడవు. చందమామను గేరు మోముదమ్మి గలవాడవు. రావణాసురుడను దట్టమగు చీకటికి సూర్యునివంటివాడవు. ఓ రఘురామా! మహానుభావుడవు, నిన్నే శరణువేడుచున్నాను.

సుముఖం సుహృదం సులభం సుఖదం
స్వనుజం చ సుకాయమమోఘశరమ్ ।
అపహాయ రఘూద్వహ మన్య మహం
న కథంచన కంచన జాతు భజే ॥ 8

టీక: సుముఖం=చక్కని మోముగలవాడును; సుహృదం=మంచి మనసుగలవాడును; సులభం=కష్టములేకయే పొందశక్యమగువాడును; స్వనుజం=మంచిసోదరులు గలవాడును; సుకాయం=మంచిశరీరము గలవాడును; అమోఘశరం=వ్యర్థముకాని బాణములు గలవాడునగు; రఘూద్వహం=రఘుకులోద్ధారకుడగు శ్రీరాముని; అపహాయ=విడచి; అన్యం=ఇతరుని; కంచన=ఎవ్వనినిగాని; అహం=నేను; కథం న=ఎటులైనను; జాతు=ఒకప్పుడైనను; న భజే=సేవింపను.

తా॥ ఓ శ్రీరామా। నీ ముఖము, శరీరము, దివ్యసుందరములు. నీ మనస్సు మిక్కిలి మృదువైనది ఎల్లజనులకు సులభముగా ఆశ్రయింపదగినవాడవై సుఖము నొసగుదువు. మంచి తోబుట్టువులుగలవాడవు. మొక్కవోని యమ్ములు గలవాడవు. ఓ రఘుపతీ। నిన్ను విడచి వేఱొకని నెవ్వని నెప్పుడును సేవింపను.

వినా వేంకటేశం న నాథో న నాథః
సదా వేంకటేశం స్మరామి స్మరామి।
హరే వేంకటేశ ప్రసీద ప్రసీద
ప్రియం వేంకటేశ ప్రయచ్ఛ ప్రయచ్ఛ॥ 9

టీక; వేంకటేశం వినా=వేంకటేశ్వరుని విడిచి; నాథః=నాథుడైనవాడు; న=లేడు; నాథః న=దిక్కైనవాడు లేడు; సదా=ఎల్లప్పుడును; వేంకటేశం=వేంకటేశ్వరుని; స్మరామి=తలంచుచున్నాను; స్మరామి=ధ్యానించుచున్నాను. హరే వేంకటేశ=ఓ శ్రీహరీ। వేంకటేశా। ప్రసీద=అనుగ్రహింపుము. ప్రసీద=ప్రసన్నుడవుకమ్ము. (అనుగ్రహింపుము). వేంకటేశ।=ఓ వేంకటేశ। ప్రియం=ఇష్టమును అనగా, కోరినదానిని; ప్రయచ్ఛ=ఇమ్ము. ప్రయచ్ఛ=ఇమ్ము.

తా॥ వేంకటేశ్వరుడుకాక నాకు వేరు దిక్కు ఎవ్వరును లేరు. ఎల్లవేళల వేంకటేశ్వరునే స్మరింతును. శ్రీహరీ। వేంకటేశ్వరా। ప్రసన్నుడవగుము ప్రీతినిమ్ము.

అహం దూరతస్తే పదాంభోజయుగ్మ
ప్రణామేచ్ఛయాఽఽగత్య సేవాం కరోమి।
సకృత్సేవయా నిత్యసేవాఫలం త్వం
ప్రయచ్ఛ ప్రయచ్ఛ ప్రభో వేంకటేశ ॥ 10

టీక: ప్రభో=ప్రభువైన; వేంకటేశ=ఓ వేంకటేశ్వరస్వామీ: అహం=నేను; తే=నీ యొక్క; పదాంభోజయుగ్మ ప్రణామేచ్ఛయా=పాదారవిందములకు ప్రణమిల్లకోర్కెచేత; దూరతః=దూరమునుండి; అగత్య=వచ్చి; సేవాం=నీ సేవను; కరోమి=చేయుచున్నాను. సకృత్సేవయా=సకృత్తుగాచేయు నీ సేవచేతనే; నిత్యసేవాఫలం=ప్రతిదినమును సేవచెయు ఫలమును; త్వం=నీవు; ప్రయచ్ఛ=ఇమ్ము; ప్రయచ్ఛ=ఇమ్ము.

తా॥ ఓ వేంకటేశ్వరప్రభూ! నీ పాదకమలసేవకై భక్తితో నెంతో దూరమునుండి వచ్చి కొలుచుచున్నాను. ఓ స్వామీ! ఒకమారు చేయు నీ సేవ చేతనే నిన్ను నిత్యము గొలుచు సేవా ఫలము నాకు దయచేసి యిమ్ము

అజ్ఞానినా మయా దోషా నశేషాన్విహితాన్ హరే।
క్షమస్వ త్వం క్షమస్వ త్వం శేషశైల శిఖామణే ॥ 11

టీక: శేషశైలశిఖామణే=శేషాచలమునకు తలమానికమైన ఓ వేంకటేశ్వరస్వామీ! హరే=శ్రీకృష్ణా! అజ్ఞానినా=జ్ఞానములేని మూఢుడనగు; మయా=నా చేత; విహితాన్=ఆచరింపబడినటువంటి, అశేషాన్=సమస్తమైన; దోషాన్=అపరాధములను; త్వం=నీవు; క్షమస్వ=క్షమింపుము; త్వం=నీవు, క్షమస్వ=క్షమింపుము.

తా॥ ఓ శేషశైలశిఖామణీ! మూఢుడనై యనేకములగు నేరముల గావించితిని. ఓ శ్రీహరీ! వాని నన్నిటిని క్షమింపుము. స్వామీ! క్షమింపుము

# శ్రీ వేంకటేశ ప్రపత్తిః

* * *

ఈశానాం జగతోఽస్య వేంకటపతే ర్విష్ణోః పరాం ప్రేయసీం
తద్వక్షఃస్థలనిత్యవాసరసికాం తత్ క్షాంతిసంవర్ధినీమ్ ।
పద్మాలంకృతపాణిపల్లవయుగాం పద్మాసనస్థాం శ్రియం
వాత్సల్యాదిగుణోజ్జ్వలాం భగవతీం వందే జగన్మాతరమ్॥ 1

**టీక:** అస్య జగతః = ఈ ప్రపంచమునకు; ఈశానాం = (రాణియైన) యజమానురాలైనటువంటిన్ని; వేంకటపతేః = వేంకటాచలపతియైన; విష్ణోః విష్ణుమూర్తికి, పరాం = ఉత్కృష్టురాలైన: ప్రేయసీం = ప్రియురాలైనటువంటిన్ని; తద్వక్షఃస్థల నిత్యవాసరసికాం = ఆ విష్ణుమూర్తియొక్క వక్షఃస్థలమందు సదావాసముచేయుట యందాసక్తురాలైనటువంటిన్ని; తత్ క్షాంతి సంవర్ధినీం = ఆ విష్ణుమూర్తియొక్క క్షమాగుణమును (ఓర్పును) వృద్ధిచేయునటువంటిన్ని; పద్మాలంకృత పాణిపల్లవయుగాం = తామరపూవులచే నలంకరింపబడిన చిగురువంటి హస్తముల జంటను గలిగినటువంటిన్ని; పద్మాసనస్థాం = కమలమనెడు ఆసనమునందు లేక పద్మాసనమును నాసనవిశేషమున నున్నటువంటిన్ని; వాత్సల్యాది గుణోజ్జ్వలాం = వాత్సల్యము, అనగా ప్రీతి మొదలగు సుగుణములచేత ప్రకాశించునటువంటిన్ని; జగన్మాతరం = ఈ ప్రపంచమున కంతటికిని తల్లియైనటువంటిన్ని; భగవతీం = పూజ్యురాలగు, శ్రియం = లక్ష్మీదేవిని; వందే = నమస్కరించుచున్నాను, లేక స్తుతించుచున్నాను.

**తా॥** ఈ లోకమున కంతటికిని యజమానురాలును, సాక్షాద్విష్ణుమూర్తియైన వేంకటాచలపతికి మిక్కిలి ప్రియురాలును అతని క్షమాగుణము (యోర్పు)ను పెంపొందింపజేయునదియు, తామరపూవుల నలంకారముగా తనచిగురుకేల దాల్చునదియు, పద్మాసనమున గూర్చుండి యుండునదియు, వాత్సల్యము మొదలగు మేలిగుణములచే నిత్యము ప్రకాశించునదియు, నెల్ల లోకములకు దల్లియు భగవతియునగు లక్ష్మీదేవికి నమస్కరించుచున్నాను.

శ్రీమన్! కృపాజలనిధే కృతసర్వలోక।
సర్వజ్ఞ! శక్త! నతవత్సల; సర్వశేషిన్!
స్వామిన్! సుశీలసులభాశ్రితపారిజాత
శ్రీవేంకటేశ! చరణౌ శరణం ప్రపద్యే॥ 2

టీ: శ్రీమన్ = సంపద్యుక్తుడా। కృపాజలనిధే = దయాసముద్రుడా। కృతసర్వలోక = చేయబడిన సమస్తప్రపంచము గలవాడా। సర్వజ్ఞ = సమస్తము తెలిసినవాడా। శక్త = సమర్థుడా। నతవత్సల = నమస్కరించిన వారియందు ప్రీతిగలవాడా। సర్వశేషిన్ = చేతనాచేతనాత్మకమగు ఈ సర్వప్రపంచమునకు అంగియైనవాడా. లేక ప్రధానమైనవాడా। స్వామిన్ = ఓ స్వామీ। సుశీల సులభ = మంచిశీలముగలవారికి సులభము పొందశక్యమైనవాడా। లేక, సుశీల = మంచిశీలముగలవాడా। సులభ = సులభముగా పొందశక్యమగువాడా। ఆశ్రిత పారిజాత = ఆశ్రయించిన వారికి పారిజాతమువంటివాడా। అనగా కోరిన కోర్కెలనెల్ల సఫలంచేయువాడా అని భావము. శ్రీవేంకటేశ = ఓ వేంకటేశ్వరస్వామీ; చరణౌ = మీ పాదముల జంటను; శరణం = శరణముగా; ప్రపద్యే = పొందుచున్నాను.

తా॥ ఓ వేంకటేశ్వరస్వామి! నీవు శ్రీమంతుడవు. దయాసముద్రుడవు. ఎల్లలోకములకు కర్తవు. సర్వము దెలిసినవాడవు. సమర్థుడవు. నమస్కరించువారియెడ వాత్సల్యము జూపువాడవు. ఈ చేతనాచేతన రూపమగు ప్రపంచమున నీవే ప్రధానుడవు. మంచి స్వభావము గలవారికి సులభుడవు. ఆశ్రితులకు పారిజాతమువంటివాడవు ఓ దేవా! నీ పాదములే శరణమని ఆశ్రయించుచున్నాను

ఆనూపురార్పితసుజాతసుగంధిపుష్ప
సౌరభ్యసౌరభకరౌ సమసన్నివేశౌ।
సౌమ్యౌ సదానుభవనేఽపి నవానుభావ్యౌ
శ్రీవేంకటేశచరణౌ శరణం ప్రపద్యే॥ 3

టీక :— అనూపురార్పితసుజాత సుగంధిపుష్ప సౌరభ్యసౌరభకరౌ = కాలియందెలవంకకును సమర్పింపబడిన మంచి పరిమళముగల పుష్పముల సువాసనకు పరిమళమును కలిగించునవియు; సమసన్నివేశౌ = సమాన మైన సన్నివేశముగలవియు, (అనగా చక్కగా సమర్పబడియున్నవనియు నవిభావము). సౌమ్యౌ = ప్రసన్నములైనవియు; సదా = ఎల్లప్పుడును; అనుభవనేఽపి = అనుభవమున నున్నను; నవానుభావ్యౌ = క్రొత్తవిగా ననుభవింపదగినవియు నగు; శ్రీవేంకటేశచరణౌ = శ్రీవేంకటేశ్వరస్వామి చరణయుగళమును; శరణం = శరణముగా; ప్రపద్యే = పొందుచున్నాను

తా॥ ఓ స్వామీ ! కాలియందెలవంకకును సమర్పింపబడిన మేలైన సువాసనగల పూవుల సుగంధమునకు మఱింత పరిమళము నొసగునవియు, సమముగా నమరినవియు, చూచుటకెంతో యంద మైనవియు, ఎల్లప్పుడు ననుభవించుచున్నను క్రొత్తగా ననుభవింప మనసుగొల్పునవియు, నగు శ్రీవేంకటేశ్వరస్వామి పాదములనే శరణొందుచున్నాను.

సద్యోవికాసి సముదిత్వరసాంద్రరాగ
సౌరభ్యనిర్భర సరోరుహ సామ్యవార్తామ్ ।
సమ్యక్షు సాహసపదేషు విలేఖయంతౌ
శ్రీవేంకటేశచరణౌ శరణం ప్రపద్యే ॥ 4

టీక :— సద్యోవికాసి, సముదిత్వరసాంద్రరాగ సౌరభ్యనిర్భర సరోరుహ సామ్యవార్తాం = అప్పుడే వికసించునవియు, లెస్సగానుత్పన్నమగు చున్న దట్టమగు నెఱ్ఱందనము, పరిమళము వీనిచే పూర్ణములు నగు తామర పువ్వుల సామ్యవచనమును; సమ్యక్షు = చక్కనివియగు; సాహస పదేషు = తొందరగా నుంచబడిన పాదచిహ్నములందు; విలేఖయంతౌ = వ్రాయించునవియగు, (అనగా కమలముల సామ్యమును స్మరింపజేయు చిహ్నములు గల పాదములని భావము). లేక, సమ్యక్షు = మంచివగు; సాహసపదేషు = సాహసస్థానములందు; సాహసకృత్యములందు; విలేఖ యంతౌ = వ్రాయించునవియునగు, అనగా లోకమున గొప్ప సాహస

కృత్యములలో భగవత్పాదములకు కమలసామ్యమును చెప్పుట యనునది యొక సాహసకృత్యమని స్వామిపాదములు (మాచే) వ్రాయించుచున్నట్లున్నవని భావము. అనగా కమలములకన్న నెన్నోరెట్లు స్వామిపాదములు గొప్పవని తాత్పర్యము. శ్రీ వేంకటేశచరణౌ = శ్రీ వేంకటేశ్వరస్వామి పాదయుగళమును; శరణం = శరణమును; ప్రపద్యే = పొందుచున్నాను.

తా॥ అప్పుడే వికసించి ప్రకాశించుచు సాంద్రమైన రక్తిమ, యింపగు పరిమళము వీనితోనిండిన తామరపూవులతోడ తమ్ము పోల్చుట గొప్ప సాహసకార్యములలో జేరినదని మాచేవ్రాయించు నట్టి శ్రీవేంకటేశ్వరస్వామిపాదములనే శరణని వేడుకొనుచున్నాను.

రేఖామయధ్వజసుధాకలశాతపత్ర
వజ్రాంకుశాంబురుహకల్పకశంఖచక్రైః ।
భవ్యైరలంకృతతలౌ పరతత్త్వచిహ్నైః
శ్రీవేంకటేశచరణౌ శరణం ప్రపద్యే ॥ 5

టీక:- భవ్యైః = శుభంకరములగు; రేఖామయధ్వజ, సుధాకలశాతపత్ర వజ్రాంకుశాంబురుహ కల్పక శంఖచక్రైః = రేఖలరూపముగా నున్న ధ్వజము, అమృతకలశము, ఛత్రము, వజ్రము, అంకుశము, కమలము, శంఖము, చక్రము, వీనిచేతను; పరతత్త్వచిహ్నైః = పరమార్థ చిహ్నముల చేతను; అలంకృతతలౌ = అలంకరింపబడిన ప్రదేశములు గల; శ్రీ వేంకటేశచరణౌ = శ్రీ స్వామివారి పాదయుగళమును శరణం ప్రపద్యే = శరణుపొందుచున్నాను.

తా॥ మంగళకరములగు రేఖలవలెనున్న ధ్వజము, అమృత కలశము, గొడుగు, వజ్రము, అంకుశము, పద్మము, కల్పవృక్షము, శంఖము, చక్రము మొదలైన పరమార్థసూచకములగు శుభచిహ్నములచేతను అలంకరింపబడిన శ్రీవేంకటేశ్వరస్వామివారి దివ్య చరణయుగళమును శరణువేడుచున్నాను.

తామ్రోదరద్యుతిపరాజితపద్మరాగా
బాహ్యైర్మహోభి రభిభూతమహేంద్రనీలా ।
ఉద్యన్నఖాంశుభి రుదస్త శశాంకభాసా
శ్రీవేంకటేశ చరణౌ శరణం ప్రపద్యే ॥ 6

టీక: తామ్రోదర ద్యుతి పరాజిత పద్మరాగా = ఎఱ్ఱనైన మధ్య భాగముయొక్క, (అనగా అడుగుభాగమగు నఱకాలియొక్క) కాంతిచే తిరస్కరింపబడిన పద్మరాగము లనురత్నములుగలవియు, లేక పద్మములయొక్క యెఱ్ఱందనము గలవియు, బాహ్యైః = వెలుపలివగు, మహోభిః = తేజస్సులచేత (కాంతులచేత); అభిభూతమహేంద్రనీలా = తిరస్కరింపబడిన మహేంద్రనీలములు గలవియు, ఉద్యన్నఖాంశుభిః = పైకెగయుచున్న గోటికాంతులచేత; ఉదస్తశశాంకభాసా = తిరస్కరింపబడిన చంద్రకాంతులు గలవియునగు; శ్రీవేంకటేశచరణౌ = శ్రీవేంకటేశ్వర పాదయుగళమును; శరణంప్రపద్యే = శరణుజొచ్చుచున్నాను.

తా॥ ఎఱ్ఱనైన యఱకాలి కాంతిచే తిరస్కరింపబడిన పద్మరాగములు గలవియు, మీగాళ్ళ కాంతులచే తిరస్కరింపబడిన యింద్రనీలమణులు గలవియు, పైకెగయు గోటికాంతులచే తిరస్కరింపబడిన చంద్రకాంతులు గలవియునగు శ్రీ వేంకటేశ పాదములను శరణు వేడుచున్నాను.

సప్రేమభీతి కమలా కరపల్లవాభ్యాం
సంవాహనేఽపి సపది క్లమ మాదధానౌ ।
కాంతా వవాఙ్మనసగోచరసౌకుమార్యౌ
శ్రీ వేంకటేశ చరణౌ శరణం ప్రపద్యే ॥ 7

టీక: కమలా కరపల్లవాభ్యాం = లక్ష్మీదేవియొక్క చిగురువంటిచేతులచే; సప్రేమభీతి = ప్రేమ, భయము అను భావములతో గూడునట్లుగా; సంవాహనేఽపి = ఒత్తబడుటయందును; సపది = తక్షణమే; క్లమం = బాధను; ఆదధానౌ = పొందునవియు; కాంతౌ = మనోహరములును; అవాఙ్మనసగోచర సౌకుమార్యౌ = వాక్కునకును, మనసునకును గోచరింపని సౌకుమార్యముగలవియునగు; శ్రీవేంకటేశచరణౌ = శ్రీవేంకటేశ్వర స్వామి పాదయుగళమును; శరణం ప్రపద్యే = శరణొందుచున్నాను.

తా॥ లక్ష్మీదేవి తనచిగురులవంటి చేతులతో ప్రేమ భయము గల్గి మెత్తగాఒత్తినను అప్పుడే కందిపోవునవియు, మాటలచేతను, మనస్సుచేతను ఇంతయని చెప్పవలవికాని సౌకుమార్యము గలవియు, మిక్కిలి యందములైనవియునగు శ్రీవేంకటేశ్వరస్వామి పాదములను శరణువేడుచున్నాను.

లక్ష్మీమహీతదనురూప నిజానుభావ
నీళాది దివ్యమహిషీకరపల్లవానామ్ ।
ఆరుణ్యసంక్రమణతః కిల సాంద్రరాగౌ
శ్రీవేంకటేశ చరణౌ శరణం ప్రపద్యే ॥ 8

టీక : లక్ష్మీ, మహీ, తదనురూపనిజానుభావనీళాది, దివ్యమహిషీకరపల్లవానాం = శ్రీదేవి, భూదేవి, వీరలకనురూపమైన స్వానుభవముగల నీళాదేవి మొదలగు దివ్యులగు పట్టపురాణుల కరపల్లవములయొక్క; ఆరుణ్యసంక్రమణతః = ఎఱ్ఱందనముయొక్క కలయిక వలన; సాంద్రరాగౌ = దట్టమైన ఎఱ్ఱందనముగలవియగు; శ్రీవేంకటేశచరణౌ = శ్రీవేంకటేశ్వరస్వామి పాదయుగళమును; శరణం ప్రపద్యే = శరణొందుచున్నాను.

తా॥ శ్రీదేవి, భూదేవి వీరివంటి మహత్త్వముగల నీళాదేవి మొదలగు దివ్యమహిషులు పాదసేవచేయునపుడు వారి కెంజిగురు చేతుల యెఱ్ఱందనము సంక్రమించుటచేతనో యన్నట్లు మిక్కిలి యెఱ్ఱనైనటువంటి శ్రీవేంకటేశ చరణయుగళమును శరణొందుచున్నాను.

నిత్యానమద్విధిశివాది కిరీటకోటి
ప్రత్యుప్తదీప్తనవరత్నమహః ప్రరోహైః ।
నీరాజనావిధి ముదార ముపాదధానౌ
శ్రీవేంకటేశ చరణౌ శరణం ప్రపద్యే ॥ 9

టీక :–నిత్యానమద్విరి, శివాది, కిరీటకోటి ప్రత్యుప్తదీప్త నవరత్న మహఃప్రరోహైః = ఎల్లప్పుడును నమస్కరించు బ్రహ్మ, శివుడు మొదలగు వారి కిరీటముల పైభాగములందు పొదుగబడిన, ప్రకాశవంతములైన రత్నముల కాంతి పుంజములచే; నీరాజనావిధిం=మంగళహారతి క్రియను; ఉపాదధానౌ = పొందుచున్నవియగు; శ్రీవేంకటేశచరణౌ = శ్రీవేంకటేశ్వరస్వామి చరణయుగళమును; శరణం ప్రపద్యే=శరణువేడుచున్నాను.

తా॥ ప్రతి దినమును బ్రహ్మ, మహేశ్వరుడు మొదలగు దేవతలు నమస్కరించునపుడు వారి కిరీటములందలి మేలి నవరత్న కాంతులచే మంగళహారతిని పొందుచున్నట్లున్న శ్రీవేంకటేశ్వర పాదయుగళమును శరణువేడుచున్నాను.

"విష్ణోః పదే పరమ" ఇత్యుదిత ప్రశంసౌ
యౌ "మధ్వఉత్స" ఇతి భోగ్యతయాఽప్యుపాత్తౌ ।
భూయస్తథేతి తవ పాణితలప్రదిష్టౌ
శ్రీవేంకటేశ। చరణౌ శరణం ప్రపద్యే ॥ 10

టీక :-"విష్ణోః పదే పరమే మధ్వ ఉత్సః" = విష్ణుమూర్తియొక్క యుత్కృష్టస్థానమందలి (వైకుంఠమందలి) తేనెయూట అని శ్రుత్యర్థము. శ్రీవేంకటేశ = ఓ స్వామీ; యౌ = ఏ పాదయుగళము; "విష్ణోః పదే పరమ" ఇత్యుదితప్రశంసౌ = విష్ణుమూర్తియొక్క యుత్కృష్టస్థానమందు అని ఋగ్వేదమున ప్రశంసింపబడుచున్నవో; (విష్ణుపాదములు అత్యుత్కృష్టములని భావము.) మధ్వఉత్సః = తేనెయొక్క ఊట; ఇతి = అని; భోగ్యతయాఽపి = అనుభవయోగ్యముగానున్న; ఉపాత్తౌ=ప్రశంసింపబడినవో; భూయః = మరల; తథేతి = అటులే తేనె ఊటలని; తవ=నీయొక్క; పాణితలప్రదిష్టౌ=అఱచేతిచేత నిర్దేశింపబడినటువంటి; తౌ చరణౌ = మీ పాదయుగళమును; శరణం ప్రవద్యే=శరణు పొందుచున్నాను.

తా॥ ఓ వేంకటేశ్వరస్వామీ! ఋగ్వేదమున 'విష్ణోః పదే పరమే' అని ప్రశంసింపబడినవియు, అందే 'మధ్వఉత్సః' తేనె యూట అని పరమభోగ్యములుగా తెలుపబడినవియు, మఱల అది యట్లే యని నీవు చేతితో చూపుచున్నవియువగు నీ చరణములను శరణువేడుచున్నాను.

పార్థాయ తత్సదృశసారథినా త్వయైవ
యౌ దర్శితౌ స్వచరణౌ శరణం వ్రజేతి ।
భూయోఽపి మహ్య మిహ తౌ కరదర్శితౌ తే
శ్రీ వేంకటేశ చరణౌ శరణం ప్రపద్యే ॥ 11

టీక: పార్థాయ=అర్జునునకు; తత్సదృశసారథినా = అతనితో సమానమైన సారథివగు; త్వయైవ = నీచేతనే; యౌ=ఏ; స్వచరణౌ= స్వకీయ చరణయుగళము; శరణం వ్రజేతి = శరణొందుము అని; దర్శితౌ = చూపబడినవో; తౌ = ఆ చరణయుగళము; భూయోఽపి = మఱల; మహ్యం = నా కొరకు; ఇహ = ఇచ్చట ఈ వేంకటాద్రి యందు; కరదర్శితౌ = చేతిచే చూపబడినవో; శ్రీవేంకటేశ=ఓ వేంకటేశ్వరస్వామీ; తే = నీయొక్క; చరణౌ = ఆ పాదయుగళమును; శరణం ప్రపద్యే = శరణొందుచున్నాను.

తా॥ ఓ వేంకటేశా! అర్జునునకు తగిన సారథివై తొల్లి శరణొందుమని నీవే చూపినవియు, మఱల నాకొఱకు 'శరణం వ్రజ' యని నీచేతితో నిప్పుడు చూపుచున్నట్టివియు వగు నీ పాద యుగళమునే శరణమని ప్రార్థించుచున్నాను.

మన్మూర్ధ్ని కాళియఫణే వికటాటవీషు
శ్రీవేంకటాద్రి శిఖరే శిరసి శ్రుతీనామ్ ।
చిత్తేఽప్యనన్యమనసాం సమ మాహితౌ తే
శ్రీవేంకటేశ। చరణౌ శరణం ప్రపద్యే ॥ 12

టీక: శ్రీ వేంకటేశ = ఓ వేంకటేశ్వరస్వామీ! మన్మూర్ధ్ని = నా శిరమునందు; కాళియఫణే=కాళియనామక సర్పముయొక్క పడగ యందు; వికటాటవీషు=దుర్గమారణ్యములందు; శ్రీవేంకటాద్రిశిఖరే=

శ్రీవేంకటాచల శిఖరమునందు ; శ్రుతీనాం శిరసి = వేదములకు శిరమగు నుపనిషత్తులందు ; అనన్యమనసాం = భగవద్ధ్యానముతప్ప ఇతర చింతలు లేని మనస్సుగల యోగీశ్వరులయొక్క ; చిత్తేఽపి = హృదయమందును ; సమం = సమానముగా ; ఆహితౌ = ఉంచబడినటువంటి ; తే = నీయొక్క చరణౌ = పాదయుగళమును : శరణంప్రపద్యే = శరణొందుచున్నాను.

తా॥ ఓ వేంకటాచలపతీ ! (మహాపాపినగు) నాతలమీదను. కాళీయుడను సర్పరాజు పడగలమీదను, శ్రీవేంకటాచలము మీది దుర్గమములగు నడవులందును, ఉపనిషత్తులందును. వేరుచింతలేక నిన్నే ధ్యానముచేయు యోగీశ్వరుల మనసులందును, సమానముగా నుంచబడు నీ దివ్య చరణయుగళమును శరణువేడుచున్నాను.

అమ్లానహృష్య దవనీతల కీర్ణపుష్పౌ
శ్రీవేంకటాద్రిశిఖరాభరణాయమానౌ ।
ఆనందితాఖిలమనోనయనౌ తవైతౌ
శ్రీవేంకటేశచరణౌ శరణం ప్రపద్యే ॥ 13

టీక: శ్రీవేంకటేశ = ఓ వేంకటాచలపతీ, అమ్లానహృష్య దవనీతలకీర్ణపుష్పౌ = వాడకుండునట్లు వికసించి భూతలమున జల్లబడిన పూలుగలవియు, (పూజింపబడిన పాదములనుండి పుష్పములు నేలరాలి వాడక వికసించుచున్నవనిభావము). లేక, వాడకయే వికసించునటువంటి భూతలవ్యాప్త పుష్పముల వలె నున్నటువంటివి ; శ్రీవేంకటాద్రి శిఖరాభరణాయమానౌ = శ్రీవేంకటాచల శిఖరమునకు అలంకారముగా నున్నటు నంటివి ; ఆనందితాఖిలమనో నయనౌ = ఆనందింపజేయబడిన సమస్త జనుల మనస్సులు, నేత్రములుగలవియు నగు; తవ = నీయొక్క ; ఏతౌ = ఈ ; చరణౌ = చరణ యుగళమును ; శరణం ప్రపద్యే = శరణు పొందుచున్నాను.

తా॥ ఓ వేంకటాచలపతీ ! చుట్టుప్రక్కల చల్లబడి వికసించి వాడని పూవులు గలవియు, శ్రీవేంకటాచల శిఖరమున కలంకారమైనవియు, సమస్త జనుల కన్నులకును మనస్సునకును ఆనందము గలిగించునవియునగు నీ దివ్యచరణములనే శరణు వేడుచున్నాను.

ప్రాయః ప్రపన్న జనతా ప్రథమావగాహ్యౌ
మాతుః స్తనావివ శిశో రమృతాయమానౌ ।
ప్రాప్తౌ పరస్పరతులామతులాంతరౌ తే
శ్రీవేంకటేశ ! చరణౌ శరణం ప్రపద్యే ॥ 14

టీక : శ్రీవేంకటేశ = ఓ వేంకటేశ్వరస్వామీ ! ప్రాయః ప్రపన్న జనతా ప్రథమావగాహ్యౌ = తఱచుగా ప్రణమిల్లు జనసమూహముచే తొట్ట తొలుత గ్రహింపదగినవియు; శిశోః = చిన్నబిడ్డకు; మాతుః స్తనావివ = తల్లి స్తనమువలె; అమృతాయమానౌ = అమృతమువలె నగుచున్నటువంటియు; అతులాంతరౌ = ఇతరవస్తుసామ్యము లేనివియు; పరస్పర తులాం = పరస్పరసామ్యమును; ప్రాప్తౌ = పొందినటువంటివియు నగు; తే = నీయొక్క; చరణౌ = చరణయుగళమును; శరణం ప్రపద్యే = శరణుపొందుచున్నాను.

తా॥ ఓ వేంకటాచలపతీ ! నీకు నమస్కరించు భక్తజనులచే తఱచుగా తొట్టతొలుత చూడదగినవియు, బిడ్డకు తల్లిచన్నులవలె నమృతతుల్యములైనవియు, ఒండొంటితో పోలికగలవియు, నితర వస్తువులతో నేనితోడను పోల్చదగనివియు నగు నీ దివ్యచరణములను శరణు వేడుచున్నాను.

సత్త్వోత్తరైస్సతత సేవ్యపదాంబుజేన
సంసారతారకదయార్ద్రదృగంచలేన ।
సౌమ్యోపయంతృమునినా మమ దర్శితౌ తే
శ్రీవేంకటేశ ! చరణౌ శరణం ప్రపద్యే॥ 15

టీక : శ్రీ వేంకటేశ = ఓ వేంకటేశ్వరస్వామీ ! సత్త్వోత్తరైః = ఉత్తమమైన సత్త్వగుణముచే శ్రేష్ఠులగు సాత్త్వికులచే; సతతసేవ్యపదాంబుజేన = ఎల్లప్పుడును సేవింపబడు పాదారవిందములు గలట్టియు, సంసార తారక దయార్ద్రదృగంచలేన = సంసారమును దాటింపజేసెడి దయచే

తడిసిన కన్గొనలు గలట్టియు, హిమ్యోనయంతృమునినా=రమ్య జామాతృ మునిచే అనగా, మణవాళమహాముని చే; మమ = నాకు; దర్శితౌ = చూపబడినటువంటి; తే = నీయొక్క; చరణౌ = పాదయుగళమును; శరణం ప్రపద్యే = శరణుపొందుచున్నాను.

తా॥ ఓ వేంకటేశ్వరా! సాత్త్వికులచే సతతము గొలువబడు పాదములు గలవాడును, సంసారసముద్రమును దాటింపజేయజాలిన చల్లని చూపులు గలవాడును నగు మణవాళమహాముని దయతో శరణ్యముగ జూపిన నీ దివ్యచరణములనే శరణువేడుచున్నాను.

శ్రీశ శ్రియా ఘటికయా త్వదుపాయభావే
ప్రాప్యేత్వయి స్వయముపేయతయా స్ఫురంత్యా ।
నిత్యాశ్రితాయ నిరవద్యగుణాయ తుభ్యం
స్యాం కింకరో వృషగిరీశ న జాతు మహ్యమ్ ॥ 16

టీక: శ్రీశ = ఓ లక్ష్మీపతీ! త్వదుపాయభావే = నీవు ఉపాయ భూతుడ వగుచుండగా అనగా, భక్తులకు పరమపదము చెందుటకు సాధన భూతుడవగుచుండగా; ఘటికయా = సంధానకురాలగుచున్నటువంటిన్ని; త్వయి = నీవు; ప్రాప్యేసతి = పొందదగినవాడ వగుచుండగా, అనగా, ఉపేయుడవు ఆగుచుండగా; స్వయం = తానే; ఉపేయతయా = ఉపేయ భావమును పొందునదిగా; స్ఫురంత్యా = ప్రకాశించునటువంటిన్ని; శ్రియా = లక్ష్మీదేవిచేత; నిత్యాశ్రితాయ = ఎల్లపుడు నాశ్రయింపబడిన వాడవును; నిరవద్యగుణాయ = చొక్కపుమేలిగుణముగలవాడవు నగు; తుభ్యం = నీకు; కింకరః = సేవకుడను; స్యాం = అగుచున్నాను. మహ్యం = నాకు; జాతు = ఒకప్పుడును; నస్యాం = (సేవకుడను) కాను.

తా॥ ఓ శ్రీనివాసా! ముక్తికి నీవు ఉపాయభూతుడవై నప్పుడు దానును ఘటికురాలుగా, నీవు ప్రాప్యుడవై నప్పుడు తానును ప్రాప్యరాలుగా స్ఫురించు శ్రీమహాలక్ష్మిని నీవెప్పుడును వదలి యుండవు. నీ గుణములు నిర్దోషములు. అట్టి నీకు ఓ వృషాద్రినాథా! నేను కింకరుడ నగుదును. ఎప్పుడుగాని నాకు నేను సేవకుడను గాను.

※

# శ్రీ వేంకటేశ మంగళాశాసనమ్

శ్రియః కాంతాయ కల్యాణనిధయే నిధయేఽర్థినామ్ ।
శ్రీవేంకటనివాసాయ శ్రీనివాసాయ మంగళమ్ ॥ 1

టీక: శ్రియః = లక్ష్మీదేవికి; కాంతాయ = ప్రియుడైనటువంటివ్ని; కల్యాణనిధయే = శుభములకు స్థానమైనటువంటివ్ని; అర్థినాం = ప్రార్థించు వారికి, యాచకులకు; నిధయే = నిధి (గని) వంటివాడును; శ్రీవేంకట నివాసాయ = శ్రీ వేంకటాచలమున నివసించువాడునైన; శ్రీనివాసాయ = శ్రీనివాసమూర్తికి; మంగళం = మంగళము అగుగాక.

తా॥ లక్ష్మీదేవికి పెనిమిటియు, సమస్తశుభములకు గనివంటి వాడును, పేదలపాలిటి పెన్నిధియునై శ్రీవేంకటాచలమున నివసించు శ్రీనివాసునకు మంగళ మగుగాక.

లక్ష్మీసవిభ్రమాలోకసుభ్రూవిభ్రమచక్షుషే ।
చక్షుషే సర్వలోకానాం వేంకటేశాయ మంగళమ్ ॥ 2

టీక: లక్ష్మీసవిభ్రమాలోక సుభ్రూవిభ్రమచక్షుషే = లక్ష్మీదేవిని ఆశ్చర్యముతో జూచు చక్కని కన్బొమలు గల నేత్రములు గలవాడును; సర్వలోకానాం = సమస్తలోకములకును, లేక సర్వప్రాణులకును; చక్షుషే = నేత్రమువంటివాడును నగు: వేంకటేశాయ = వేంకటేశ్వర స్వామికి; మంగళం = మంగళము అగుగాక.

తా॥ లక్ష్మీదేవిని విలాసముతో చూచు సుందరములగు బొమలు గల నేత్రములు గలవాడును, ఎల్లలోకములకు కన్నైనవాడు నగు శ్రీవేంకటేశ్వరునకు మంగళ మగుగాక.

శ్రీవేంకటాద్రిశృంగాగ్ర మంగళాభరణాంఘ్రయే ।
మంగళానాం నివాసాయ శ్రీనివాసాయ మంగళమ్ ॥ 3

టీక: శ్రీవేంకటాద్రిశృంగాగ్ర మంగళాభరణాంఘ్రయే = శ్రీవేంకటాచలశిఖరాగ్రమునకు మంగళకరాలంకారమైన పాదములు గలవాడైనట్టియు, మంగళానాం = మంగళములకు; నివాసాయ = నివాసస్థాన మగునట్టియు, శ్రీనివాసాయ = శ్రీనివాసస్వామికి; మంగళం = మంగళము అగుగాక.

తా॥ శ్రీవేంకటపర్వత శిఖరాగ్రములకు మంగళకరములగు నాభరణములుగా వెలయు పాదములు గలవాడును, సమస్తమంగళములకు నివాసస్థానమైనవాడునగు శ్రీనివాసునకు మంగళమగుగాక.

సర్వావయవసౌందర్యసంపదా సర్వచేతసామ్ ।
సదా సమ్మోహనాయాస్తు వేంకటేశాయ మంగళమ్ ॥ 4

టీక : సర్వావయవసౌందర్యసంపదా = సమస్తమైన యంగముల యొక్క సౌందర్యసంపదచేత; సర్వచేతసాం = సమస్తమానవులకును; సదా = ఎల్లప్పుడును; సమ్మోహనాయ = సమ్మోహము కలుగజేయువాడగు; వేంకటేశాయ = శ్రీవేంకటేశ్వరస్వామికి; మంగళం = శుభము; అస్తు = కలుగుగాక.

తా॥ తన యన్ని యవయవముల సౌందర్యముచే సమస్తజనులను సమ్మోహింపజేయు శ్రీవేంకటేశ్వరస్వామికి మంగళమగుగాక.

నిత్యాయ నిరవద్యాయ సత్యానందచిదాత్మనే ।
సర్వాంతరాత్మనే శ్రీమద్వేంకటేశాయ మంగళమ్ ॥ 5

టీక : నిత్యాయ = త్రికాలాబాధ్యుడును; నిరవద్యాయ = దోషరహితుడును; సత్యానందచిదాత్మనే = సత్యము, ఆనందము, చిత్తు అను వాని నిజస్వరూపముగా నుండువాడును, (సత్యస్వరూపుడును, ఆనందస్వరూపుడును, చిత్స్వరూపుడునగు); సర్వాంతరాత్మనే = సర్వప్రాణికోటి మానసమునందలి యాత్మస్వరూపుడునగు; శ్రీమద్వేంకటేశాయ = లక్ష్మీసమేతుడైన శ్రీ వేంకటేశ్వరస్వామికి; మంగళం = మంగళము (అస్తు = కలుగుగాక).

తా॥ నాశములేనివాడును, దోషములేనివాడును, సచ్చిదానందస్వరూపుడును, సమస్తమునకు నంతరాత్మయునైన శ్రీవేంకటేశ్వరస్వామికి మంగళమగుగాక.

స్వతస్సర్వవిదే సర్వ శక్తయే సర్వశేషిణే ।
సులభాయ సుశీలాయ వేంకటేశాయ మంగళమ్ ॥ 6

టీక : స్వతః = తనకుతానే; సర్వవిదే = సమస్తమును తెలిసినవాడును; సర్వశక్తయే = సమస్త శక్తిసంపన్నుడును; సర్వశేషిణే = సమస్తమునకును ప్రధానుడును; సులభాయ = సులభముగాపొంద వీలగు

వారును; సుశీలాయ = మంచి శీలముగలవారును నగు; వేంకటేశాయ = శ్రీవేంకటేశ్వరునకు ; మంగళం = మంగళము కలుగుగాక.

తా॥ స్వాభావికముగా అన్నియు నెఱిగినవారును, సర్వ సమర్థుడును, సర్వప్రధానుడును, సులభుడును, సుశీలుడునగు శ్రీవేంకటేశ్వరస్వామికి మంగళ మగుగాక.

పరస్మైబ్రహ్మణే పూర్ణకామాయ పరమాత్మనే ।
ప్రయుంజే పరతత్త్వాయ వేంకటేశాయ మంగళమ్ ॥ 7

టీక : పరస్మైబ్రహ్మణే = పరబ్రహ్మ స్వరూపుడును : పూర్ణ కామాయ = నిండినకోరికలు గలవారును, (అనగా కోరికలు లేనివారని భావము). పరమాత్మనే = పరమాత్మస్వరూపుడును : పరతత్త్వాయ = పరతత్త్వస్వరూపుడునగు ; వేంకటేశాయ = శ్రీ వేంకటేశ్వరస్వామికి : మంగళం = మంగళాశాసనమును : ప్రయుంజే = చేయుచున్నాను.

తా॥ పరబ్రహ్మస్వరూపుడును, పూర్ణకాముడును, పరమాత్మ స్వరూపుడును, పరతత్త్వమూర్తియు నగు శ్రీవేంకటేశ్వరునకు మంగళము కీర్తించుచున్నాను.

ఆకాలతత్త్వ మశ్రాంత మాత్మనామనుపశ్యతామ్ ।
అతృప్త్యమృతరూపాయ వేంకటేశాయ మంగళమ్ ॥ 8

టీక: ఆకాలతత్వమ్ = కాలతత్వముండువరకును; అశ్రాంతమ్ = ఎల్లప్పుడును: అనుపశ్యతామ్ = దర్శించుచున్నటువంటి; ఆత్మనామ్ = ప్రాణి కోటికి అతృప్త్యమృతరూపాయ = తృప్తిలేని యమృతస్వరూపము గల వాడగు; వేంకటేశాయ = వేంకటేశ్వరస్వామికి; మంగళం = మంగళా శాసనమును; (ప్రయుంజే = చేయుచున్నాను).

తా॥ కాలతత్త్వమును గమనింపక ఎల్లప్పుడును తన దివ్య సుందరమూర్తిని దర్శించువారికి తనివిదీరని యమృతము వంటివాడగు శ్రీవేంకటేశ్వరునకు మంగళమగుగాక.

ప్రాయః స్వచరణౌ పుంసాం శరణ్యత్వేన పాణినా ।
కృపయా దిశతే శ్రీమద్వేంకటేశాయ మంగళమ్ ॥ 9

టీక: ప్రాయః = తఱచుగా; పుంసాం = పురుషులకు; (సర్వమాన వులకు) శరణ్యత్వేన = శరణ్యముగా; పాణినా = చేతితో; (వరదహస్త

ముతో): స్వచరణౌ=తన పాదయుగళమును; కృపయా=దయతో; దిశతే=నిర్దేశించి చూపునటువంటి; శ్రీమద్వేంకటేశాయ=శ్రీ వేంకటేశ్వర స్వామికి; మంగళం=మంగళాశాసనము (పఠించుచున్నాను).

తా॥ మానవులకందఱకును పరమశరణ్యమని తన పాద యుగళమును వరదహస్తముతో నిర్దేశించి చూపు శ్రీ వేంకటేశ్వర స్వామికి మంగళమగుగాక.

దయాఽమృతతరంగిణ్యా స్తరంగై రివ శీతలైః।
అపాంగై స్సించతే విశ్వం వేంకటేశాయ మంగళమ్॥ 10

టీక: దయామృత తరంగిణ్యాః=దయ యను నమృత ప్రవాహము యొక్క; తరంగైరివ=అలలవలె; శీతలైః=చల్లనైన; అపాంగైః=కటాక్షములచేత; విశ్వం=ప్రపంచమును: సించతే=తడుపుచున్నటువంటి; వేంకటేశాయ=శ్రీ వేంకటేశ్వరస్వామికి; మంగళం=మంగళము (అగుగాక).

తా॥ దయయను నమృతనది యలలవలె చల్లనైన చూపులచే నీ సమస్త ప్రపంచమును చల్లపరచు శ్రీ వేంకటేశ్వర స్వామికి మంగళమగుగాక.

స్రగ్భూషాంబర హేతీనాం సుషమాఽఽవహమూర్తయే।
సర్వార్తిశమనాయాస్తు వేంకటేశాయ మంగళమ్॥ 11

టీక: స్రగ్భూషాంబరహేతీనాం=పుష్పమాలికలు, స్వర్ణరత్నాభరణములు, పీతాంబరాది వస్త్రములు; చక్రకుంత కృపాణాదిషోడశాయుధములు, వీనికన్నింటికిని: సుషమావహమూర్తయే=పరమశోభను గూర్చు దివ్యమంగళ విగ్రహముగలయట్టి; సర్వార్తిశమనాయ=సమస్తపీడలను శమింపజేయునటువంటి వేంకటేశాయ=శ్రీ వేంకటేశ్వరస్వామికి; మంగళం=మంగళము; అస్తు=అగుగాక; లేక శుభము కలుగుగాక.

తా॥ తాను ధరించిన పూమాలలు, సొమ్ములు, పీతాంబరము, ఆయుధములు, వీనికన్నిటికిని పరమశోభను గల్గజేయు దివ్య మంగళ విగ్రహముగలవాడును. సమస్తపీడాపరిహారకుడునగు శ్రీ వేంకటేశ్వరస్వామికి మంగళమగుగాక.

శ్రీవైకుంఠ విరక్తాయ స్వామిపుష్కరణీతటే।
రమయా రమమాణాయ వేంకటేశాయ మంగళమ్॥ 12

టీక: శ్రీ వైకుంఠవిరక్తాయ=శ్రీ వైకుంఠపురమునందు విరక్తుడై నటువంటివ్ని; స్వామిపుష్కరిణీతటే = స్వామిపుష్కరిణీతీరమున; రమయా=లక్ష్మీదేవితో; రమమాణాయ=విలాసముగా క్రీడించునటువంటి; వేంకటేశాయ = శ్రీ వేంకటేశ్వరస్వామికి; మంగళం = మంగళము (అస్తు=అగుగాక).

తా ॥ శ్రీ వైకుంఠముపై రక్తిలేక స్వామిపుష్కరిణి గట్టున లక్ష్మీదేవితో విలాసముగా క్రీడించు శ్రీ వేంకటేశ్వర స్వామికి మంగళమగుగాక.

శ్రీమత్సుందరజామాతృమునిమానసవాసినే ।
సర్వలోక నివాసాయ శ్రీనివాసాయ మంగళమ్ ॥ 13

టీక: శ్రీమత్సుందరజామాతృమునిమానసవాసినే = శ్రీరమ్యజామాతృముని (మణవాళమహాముని) యొక్క మనసున వసించువాడును; సర్వలోకనివాసాయ = సమస్తలోకములందు నివసించువాడునైన; శ్రీనివాసాయ=శ్రీ వేంకటేశ్వరస్వామికి; మంగళం=మంగళము అగుగాక.

తా ॥ శ్రీరమ్యజామాతృముని ( మణవాళమహాముని ) యొక్క మనసునను. సమస్తలోకములందును నివసించు శ్రీనివాసునకు మంగళమగుగాక.

మంగళాశాసనపరైర్మదాచార్యపురోగమైః ।
సర్వైశ్చపూర్వైరాచార్యైః సత్కృతాయాస్తుమంగళమ్ ॥

టీక : మంగళాశాసనపరైః = మంగళపాఠము పఠించుటయందాసక్తులైన మదాచార్యపురోగమైః = నా ఆచార్యులకు పూర్వులైన; పూర్వైః=పూర్వులైన, ముందుగతించిన; ఆచార్యైః = ఆచార్యులచేత; సర్వైశ్చ = అందరిచేతను; సత్కృతాయ = సత్కరింపబడినటువంటి (శ్రీ వేంకటేశ్వరస్వామికి); మంగళం=మంగళము; అస్తు=అగుగాక.

తా ॥ మంగళాశాసనము చేయు మా యాచార్యులు మొదలగు; పూర్వాచార్యులందరును పూజించిన శ్రీనివాసునకు మంగళమగుగాక.

శ్రీ పద్మావతీ సమేత శ్రీ శ్రీనివాస పరబ్రహ్మణేనమః

# శ్రీనివాసగద్యమ్ *

శ్రీమదఖిల మహీమండల మండన ధరణిధర మండలాఖండలస్య, నిఖిలసురాసుర వందిత వరాహక్షేత్ర విభూషణస్య, శేషాచల గరుడాచల [సింహాచల] వృషభాచల నారాయణాచలాంజనాచలాది శిఖరిమాలాకులస్య, నాథముఖ బోధనిధి వీథిగుణసాభరణ సత్త్వనిధి తత్త్వనిధి భక్తిగుణపూర్ణ శ్రీశైలపూర్ణ గుణవశంవద పరమపురుష కృపాపూర విభ్రమదతుంగశృంగ గలద్గగనగంగాసమాలింగితస్య, సీమాతిగగుణ రామానుజముని నామాంకిత బహుభూమాశ్రయ సురధామాలయ వనరామాయత వనసీమాపరివృత విశంకటతట నిరంతరవిజృంభిత భక్తిరస నిర్ఝరానంతార్యాహార్య ప్రస్రవణ ధారాపూర విభ్రమద సలిల భరభరిత మహాతటాక మండితస్య, కలికర్దమ మలమర్దనకలితోద్యమ విలసద్యమనియమాదిమ మునిగణ నిషేవ్యమాణ ప్రత్యక్షీభవన్నిజసలిల మజ్జన నమజ్జన నిఖిల పాపనాశన పాపనాశన తీర్థాధ్యాసితస్య, మురారిసేవక జరాదిపీడిత నిరార్తిజీవన నిరాశభూసుర వరాతిసుందర సురాంగనా రతికరాంగ సౌష్ఠవ కుమారతాకృతి కుమార తారక సమాపనోదయ దనూన పాతక మహాపదామయ విహాపనోదిత సకలభువన విదిత కుమార ధారాభిధానతీర్థాధిష్ఠితస్య, ధరణితలగత సకలహతకలిల శుభసలిలగత బహుళ వివిధమలహతిచతుర రుచిరతర విలోకనమాత్ర విదళిత వివిధ మహాపాతక స్వామిపుష్కరిణీ సమేతస్య, బహుసంకట నరకావట పతదుత్కట కలికంకట కలుషోద్భట జనపాతక వినిపాతక రుచినాటక కరహాటక కలశాహృత కమలారత శుభమంజన జలసజ్జన [భర] భరిత నిజదురిత హతినిరత జనసతత [నిరస్త] నిరర్గళ పేపీయమాన సలిల సంభృత విశంకట కటాహతీర్థ [వి] భూషితస్య, ఏవమాదిమ భూరిమంచిమ సర్వపాతక గర్వహాపక సింధుడంబరహారి శంబర వివిధవిపుల పుణ్యతీర్థ నివహనివాసస్య, శ్రీ [మతో] వేంకటాచలస్య, శిఖరశేఖర మహాకల్పశాఖీ, ఖర్వీభవదతి గర్వీకృత గురుమేర్వీశగిరిముఖోర్వీధరకులదర్వీకర దయితోర్వీధర శిఖరోర్వీ సతత సదూర్వీకృతి చరణఘనగర్వచర్వణ నిపుణతను కిరణ మసృణిత గిరిశిఖర శేఖర తరునికర తిమిరః, వాణీపతి శర్వాణీ

దయితేంద్రాణీశ్వర ముఖనానీయోంసవేణీ నిఖిలభవాణీ నుత మహిమాణీయస్తరకోటీభవదఖిల భువనభవనోదరః, వైమానిక గురు భూమాదికగుణ రామానుజ కృత ధామాకర కరధామారి దరలలామాచ్ఛకనక దామాయిత నిజరామాలయ నవకిసలయ మయ తోరణమాలాయిత వనమాలాధరః, కాలాంబుద మాలానిభ నీలాలకజాలావృత బాలాబ్జసలీలామల ఫాలాంక సమూలామృత ధారాద్వయా వధీరణ ధీర లలితతర విశదతర ఘన ఘనసార మయోర్ధ్వ పుండ్ర రేఖాద్వయరుచిరః, సువికస్వర దళభాస్వర కమలోదర గతమేదుర నవకేసరతతిభాసుర పరిపింజర కనకాంబర కలితాదర లలితోదర తదాలంబ జంభరిపు మణిస్తంభ గంభీరిమదంభస్తంభ సముజ్జృంభమాణపీవరోరుయుగళ తదాలంబ పృథుల కదళీముకుళమదహరణ జంఘాల జంఘాయుగళః, నవ్యదళ భవ్యకల పీతమలకోణిమ లసన్మృదులసత్కిసలయాశ్రుజలకారి బలశోణతల పదకమల నిజాశ్రయబల బందీకృత శరదిందు మండలీవిభ్రమదాదభ్ర శుభ్రపునర్భవాధిష్ఠి తాంగుళీగాఢనిపీడిత పద్మావనః; జానుతలావధి లంబి విడంబితవారణ శుండాదండ విజృంభిత నీలమణిమయ కల్పకశాఖావిభ్రమ దాయి మృణాళలతాయిత సముజ్జ్వలతర కనకవలయవేల్లితైకతర బాహుదండయుగళః, యుగపదుదిత కోటిఖరకర హిమకరమండల జాజ్వల్యమాన సుదర్శన పాంచజన్య సముత్తుంగిత శృంగాపర బాహుయుగళః, అభినవశాణ సముత్తేజిత మహామహా నీలఖండ మదఖండన నిపుణ నవీన పరితప్తకార్తస్వర కవచిత మహనీయ పృథుల సాలగ్రామ పరంపరాగుంఫిత నాభిమండల పర్యంత లంబమాన ప్రాలంబదీప్తి సమాలంబిత విశాల వక్షఃస్థలః, గంగాఝర తుంగాకృతి భంగావళి భంగావహ సౌధావళి బాధావహ ధారానిభహారావళి దూరాహత గేహాంతర మోహావహ మహిమ మసృణిత మహాతిమిరః, పింగాకృతి భృంగారు నిభాంగార దళాంగామల నిష్కాసిత దుష్కార్యఘ నిష్కావళి దీపప్రభ నీపచ్ఛవి తావప్రద కనక మాలికా పిశంగిత సర్వాంగః, నవదళిత దళవలిత మృదులలిత కమలతతి మదవిహతి చతురతర పృథులతర సరసతర కనకసరమయ రుచిరకంఠికా కమనీయ కంఠః, వాతాశనాధిపశయన కమన పరిధరణ రతిసమేతాఖిల సుందర తతిమతికర [వర] కనకమయ నాగాభరణ పరివీతాఖిలాంగావగమిత శయన భూతాహిరాజ జాతాతిశయః, రవికోటీ పరిపాటీ ధరకోటీరవరాటీ

కిరణావళీ రసధారీ ధర మణిగణ కిరణ నికర సతత విధుత తిమిర మోహ గర్భగేహః, అపరిమిత వివిధభువన భరితాణ్డ బ్రహ్మాండ మండల పిచణ్డిలః, ఆర్యధుర్యానన్తార్య పవిత్ర ఖనిత్ర పాతపాత్రీకృత నిజచుబుక గతవ్రణకిణ విభూషణవహన సూచిత శ్రితజనవత్సలతాతిశయః, మడ్డుడిండిమ డమరు ఝర్ఝర కాహళీ పటహావళీ మృదుమద్దలరీ మృదంగ దుందుభి ఢక్కా ముఖ హృద్యవాద్యక మధుర మంగళనాదమేదుర విసృమర సరసగానరస రుచిర సంతత సన్తన్యమాన నిత్యోత్సవ పక్షోత్సవ మాసోత్సవ సంవత్సరోత్సవాది వివిధోత్సవ కృతానన్దః, శ్రీమదానందనిలయ విమానవాసః, సతత పద్మాలయా పదపద్మరేణు సంచిత వక్షఃస్థల పటవాసః శ్రీ శ్రీనివాసః, సుప్రసన్నో విజయతామ్.

[ నాటారభి భూపాళ బిలహరి మాయామాళవ గౌళ అసావేరి సావేరి శుద్ధసావేరి దేవగాంధారి ధన్యాసి బేగడ హిందూస్తానీ కాపి తోడి నాట కురంజి శ్రీరాగ సహన అఠాన సారంగి దర్బారు పంతువరాళి వరాళి కల్యాణి భూరికల్యాణి యమునాకల్యాణి హుశేని జంఝోటి కామాస్ కన్నడ ఖరహరప్రియా కలహంస నాదరామక్రియా ముఖారి తోడి పున్నాగవరాళి కాంభోజి భైరవి యదుకుల కాంభోజి ఆనందభైరవి శంకరాభరణ మోహన రేగుప్తి సౌరాష్ట్రి నీలాంబరి గుణక్రియా మేఘగర్జని హంసధ్వని శోకవరాళి మధ్యమావతి జెంజురుటి సురటి ద్విజావంతి మలయాంబరి కాపినారాయణి ధనాసరి దేశతోడి ఆహిరి వసంతగౌళి సంతు కేదారగౌళ కనకాంగి రత్నాంగి గానమూర్తి వనస్పతి వాచస్పతి దానవతి మానరూపి సేనాపతి హనుమత్తోడి ధేనుకా నాటకప్రియా కోకిలప్రియా రూపవతి గాయకప్రియా వకుళాభరణ చక్రవాక సూర్యకాంత హాటకాంబరి ఝంకారధ్వని నటభైరవి గీర్వాణి హరికాంభోజి ధీరశంకరాభరణ నాగానందిని యాగప్రియా విసృమర సరసగానరస పేశ్యాది సంతత సంతన్యమాన నిత్యోత్సవ పక్షోత్సవ మాసోత్సవ సంవత్సరోత్సవాది వివిధోత్సవ కృతానంద శ్రీమదానంద నిలయ వాసః సంతత పద్మాలయా పదపద్మరేణు సంచిత వక్షస్థల పటవాసః శ్రీ శ్రీనివాసః సుప్రసన్నో విజయతామ్, శ్రీ అలర్మేల్మంగా సమేత శ్రీ శ్రీనివాసస్వామీ సుప్రీతః సుప్రసన్నో వరదో భూయాత్, పనసపాటలీ పాలాశ బిల్వ పున్నాగ చూత కదళీ చందన చంపక మంజుల మందార హింతాలాదితిలక మాతులుంగ నారికేళ క్రముకాశోక మాధూకా మలక హిందుక నాగకేతక

పూర్ణకుంభ పూర్ణగంధ రసకంద వనవంశాశ ఖర్జూరసాల కోవిదార హింతాల పనస వికట వైకసవరుణ తరుమరణ విచుళం కాశ్వత్థ యక్షవమద వర్మాధ మంత్రిణీ తింత్రిణీ బోధన్యగ్రోధ ఘట పటల జంబూమతల్లీ వీర చల్లీ వసతి వాసతీ జీవనీ పోషణీ ప్రముఖ నిఖిల సందోహ తమాల మాలా మహిత విరాజమాన చషక మయూర హంస భారద్వాజ కోకిల చక్రవాక కపోత గరుడ నారాయణ నానావిధ పక్షిజాతి సమూహ బ్రహ్మ క్షత్రియ వైశ్య శూద్ర నానా జాత్యుద్భవ దేవతా నిర్మాణ మాణిక్య వజ్ర వైఢూర్య గోమేధిక పుష్యరాగ పద్మరాగేంద్ర ప్రవాళమౌక్తిక స్ఫటిక హేమరత్న ఖచిత ధగద్ధగాయ మాన రథగజతురగ పదాతి సేనాసమూహ భేరీమద్దళ మురవక ఝల్లరీశంఖ కాహళ నృత్యగీత తాళవాద్య కుంభవాద్య పంచముఖ వాద్య అహమీమార్గన్నటీవాద్య కిటికుంతలవాద్య సురటీచాండోవాద్య తిమిల కవితాళవాద్య, తక్క రాగ్రవాద్య ఘంటాతాడన|బ్రహ్మతాళ సమతాళ కొట్టరీతాళ ఢక్కరీతాళ ఎక్కాళ ధారావాద్య పటహ కాంస్యవాద్య భరతనాట్యాలంకార కిన్నర కింపురుష రుద్రవీణా ముఖవీణా వాయువీణా తుంబురువీణా గాంధర్వవీణా నారదవీణా స్వరమండల రావణహస్త వీణా స్త్రక్రియాలం క్రియాలంకృతా నేకవిధవాద్య వాపీకూప తటాకాది గంగాయమునా రేవావరుణా శోణనదీ శోభనదీ సువర్ణముఖీ వేగవతీ వేత్రవతీ క్షీరనదీ బాహునదీ గరుడనదీ కావేరీ తామ్రపర్ణీ ప్రముఖాః మహాపుణ్యనద్యః సజలతీర్థైస్సహోభయ కూలంగత సదాప్రవాహ ఋగ్యజుస్సామాథర్వణ వేదశాస్త్రేతిహాస పురాణ సకల విద్యాఘోష భానుకోటి ప్రకాశ చంద్రకోటి సమాన నిత్యకల్యాణ పరంపరోత్తరోత్తరాభివృద్ధిర్భూయాదితి భవంతో మహాంతోఽనుగృహ్ణంతు: బ్రహ్మణ్యో రాజా ధార్మికోఽస్తు; దేశోఽయం నిరుపద్రవోఽస్తు; సర్వే సాధుజనాస్సుఖినో విలసంతు-సమస్త సన్మంగళాని సన్తు-ఉత్తరోత్తరాభి వృద్ధిరస్తు-సకల కల్యాణ సమృద్ధిరస్తు. ]

---

* శ్రీశ్రీనివాసగద్యము శ్రీమాన్ శ్రీశైల శ్రీరంగాచార్యులవారిచే రచింపబడినది. ఇది తిరుపతి శ్రీవేంకటేశ్వర ప్రాచ్య పరిశోధనాలయము వారిచే 1940 సం॥వ "శ్రీవేంకటేశ్వర కావ్యకలాపః" అను గ్రంథమున 324వ పుటలో ప్రకటింపబడినది.

[ ] ఈ గుర్తుగల భాగము మూలములో లేదు. తిరుమల తిరుపతి దేవస్థానములలో వేదపారాయణం దారులైన శ్రీమాన్ పి. వి. అనంతశయనం అయ్యంగారువారు పఠించుచున్నారు.



# శ్రీలక్ష్మీగద్యమ్

శ్రీవేంకటేశమహిషీ శ్రితకల్పవల్లీ
పద్మావతీ విజయతామిహ పద్మహస్తా,
శ్రీవేంకటాఖ్య ధరణీభృదుపత్యకాయాం
యా శ్రీశుకస్య నగరే కమలాకరేఽభూత్. 1

భగవతి జయజయ పద్మావతి హే ॥1॥ భాగవతనికర బహుతరభయకర బహులోద్యమయమసద్మాయతి హే ॥2॥ భవిజనభయనాశి భాగ్యపయోరాశి వేలాతిగలోం విపులతరోల్లోం వీచీలాసహే ॥3॥ పద్మజభవయువతి ప్రముఖామరయువతి పరిచారక యువతివితతి సరతిసతతవిరచితపరిచరణ చరణాంభోరుహే ॥4॥ అకుంఠవైకుంఠ మహావిభూతినాయకి ॥5॥ అఖిలాండకోటి బ్రహ్మాండనాయకి ॥6॥ శ్రీవేంకటనాయకి ॥7॥ శ్రీమతి పద్మావతి ॥8॥ జయ విజయీభవ ॥9॥ (1)

క్షీరాంభోరాశిసారైః ప్రభవతి రుచిరై ర్యత్స్వరూపే ప్రదీపే
శేషాణ్యేషామ్మృజీషాణ్య జనిషత సుధాకల్పదేవాంగనాద్యాః,
యస్యా స్సింహాసనస్య ప్రవిలసతి సదా తోరణం వైజయంతీ
సేయం శ్రీ వేంకటాద్రి ప్రభువర మహిషీ భాతు
పద్మావతీశ్రీః. 2

జయ జయ జయ జగదీశ్వర కమలాపతి కరుణారసవరుణాలయ వేలే ॥1॥ చరణాంబుజ శరణాగత కరుణారస వరుణాలయ మురబాధనకరబోధన సఫలీకృత జనతాగమవేలే ॥2॥ కించి దుదంచిత సుస్మితభంజిత చంద్రకలా మద సూచిత సంపద విమలవిలోచన జితకమలానన సకృదవలోకన సజ్జనదుర్జన భేదవిలోపన లీలాలోలే ॥3॥ శోభనశీలే ॥4॥ శుభగుణమాలే ॥5॥ సుందరఫాలే ॥6॥ కుటిలనిరంతర కుంతలమాలే ॥7॥ మణివరవిరచిత మంజులమాలే ॥8॥ పద్మసురభిగంధ మార్దవమకరంద ఫలితాకృతిబంధ పద్మినీ బాలే ॥9॥ అకుంఠ వైకుంఠ మహావిభూతి నాయకి ॥10॥ అఖిలాండకోటి బ్రహ్మాండనాయకి ॥11॥ శ్రీవేంకటనాయకి ॥12॥ శ్రీమతిపద్మావతి ॥3॥ జయ విజయీభవ ॥4॥ (2)

శ్రీశైలానంతసూరే స్సదనముపవనే హారలీలాం చరంతీ
చాంపేయే తేన బద్ధా నృపతిమవరయత్తస్య కన్యా సతీ యా,
యస్యాః శ్రీశైలపూర్ణ శ్శ్వశురితి చ హరే స్తాతభావం ప్రపన్నః
సేయం శ్రీ వేంకటాద్రి ప్రభువరమహిషీ భాతు పద్మావతీ శ్రీః
3

ఖర్వీభవదతి గర్వీకృత గురుమేర్వీశగిరిముఖోర్వీధరకుల దర్వీకర దయితోర్వీధర శిఖరోర్వీఫణిపతి సుర్వీశ్వరకృత రామానుజముని నామాంకిత బహు భూమాశ్రయ సురధామాలయ వరనందనవన సుందరతరానంద మందిరానంత గురువనాంత కేలియుత నిభృతతర విహృతిరత లీలాహార రాజకుమారనిజపతి స్వైరసహవిహారసమయ నిభృతోషిత ఫణిపతి గురుభక్తిపాశ వశంవద నిగృహీతారామ చంపకనిబద్ధే ॥1॥ భక్తజనావన బద్ధశ్రద్ధే ॥2॥ భజన విముఖ భవిజన భగవదుపసదన సమయ నిరీక్షణ సంతతసన్నద్ధే ॥3॥ భాగధేయగురు భవ్య శేషగురుబాహుమూల ధృతబాలికాభూతే ॥4॥ శ్రీవేంకటనాథ వర పరిగృహీతే ॥5॥ శ్రీవేంకటనాథ తాతభూత శ్రీశైలపూర్ణగురుగృహ స్నుషాభూతే ॥6॥ అకుంఠ వైకుంఠ మహావిభూతినాయకి ॥7॥ అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకి ॥8॥ శ్రీ వేంకటనాయకి ॥9॥ శ్రీమతి పద్మావతి ॥10॥ జయ విజయీభవ ॥11॥ (3)

శ్రీశైలే కేలికాలే మునిసముపగమే యా భయాత్ ప్రాక్ ప్రయాతా
తస్యై నోపత్యకాయాం తదను శుకపురే పద్మకాసారమధ్యే,
ప్రాదుర్భూతాఽరవిందే వికచదలచయే పత్యురుగ్రైస్తపోభిః
సేయం శ్రీ వేంకటాద్రి ప్రభువరమహిషీ భాతు పద్మావతీ శ్రీః.
4

భద్రే ॥1॥ భక్తజనావన నిర్నిద్రే ॥2॥ భగవద్దక్షిణవక్షోలక్షణ లాక్షా లక్షిత మృదుపదముద్రే ॥3॥ భంజిత భవ్యనవ్యదరదలితదళమృదుల కోకనద మద విలసదధరోర్ధ్వ విన్యాస సవ్యాపసవ్య కరవిరాజదవితర శరణ భక్తగణ నిజ చరణ శరణీకరణాభయ వితరణ నిపుణనిరూపణ నిర్నిద్రముద్రే ॥4॥ ఉల్లస దూర్ధ్వ తరాపరకర శిఖర యుగళ శేఖర నిజమంజిమ మదభంజన కుశల సదన విధుమండల విలోకన నిర్దీర్ణ హృదయతా నిభమధరదరవిదలితదళ

కోమల కమల ముకుల యుగలనిర్గల వినిర్గలత్కాంతిసముద్రే ॥5॥ శ్రీవేంకట శిఖరసహమహిషీనికర కాంతలీలా వసర సంగతముని నికర సముదిత బహులతర భయలసదపసార కేలిబహుమాన్యే ॥6॥ శ్రీశైలాధీశరచిత దివాధీశబింబ రమాధీశవిషయతపోజన్యే ॥7॥ శ్రీశైలాసన్నశుకపురీసంపన్న పద్మసర ఉత్పన్న పద్మినీకన్యే ॥8॥ పద్మసరోవర్యరచిత మహాశ్చర్య ఘోరతపశ్చర్య శ్రీకమునిధుర్య కామితవదాన్యే ॥9॥ మానవకర్మజాల దుర్మల మర్మ నిర్మూలన లబ్ధవర్ణ నిజసలిలజవర్ణనిర్జిత దుర్వర్ణ వజ్రస్ఫటిక సవర్ణ సలిల సంపూర్ణ సువర్ణముఖరీ సైకత సంజాత సంతత మకరంద బిందు సందోహ నిష్యంద సందానితామందానందమిలింద బృంద మధుర తర ఝుంకార రవ రుచిర సంతత సంఫుల్ల మల్లీ మాలతీ ప్రముఖ వ్రతతి వితతి కుందకురవక మరువక దమనకాది గుల్మకుసుమ మహిమ ఘుమ ఘుమిత సర్వదిఙ్ముఖ సర్వతోముఖ మహనీయామంద మాకందావిరల నారికేల నిరవధిక క్రముక ప్రముఖ తరునికర వీథి రమణీయ విపులతటోద్యాన విహారిణి ॥10॥ మంజులతర మణిహారిణి ॥11॥ మహనీయతరమణిచిత తరణి ముకుట మనోహారిణి ॥12॥ మంథరతర సుందర గతిమత్త మరాళ యువతి సుగతి మదాపహారిణి ॥13॥ కలకంఠ యువాకుంఠ కంఠనాదకలవ్యాహారిణి ॥14॥ అకుంఠవైకుంఠ మహావిభూతి నాయకి ॥15॥ అఖిలాండకోటి బ్రహ్మాండనాయకి ॥16॥ శ్రీవేంకటనాయకి ॥17॥ శ్రీమతి పద్మావతి ॥18॥ జయ విజయీభవ ॥19॥ (4)

యాం లావణ్యనదీం వదంతి కవయః శ్రీమాధవాంభోనిధిం
గచ్ఛంతీం స్వవశంగతాంశ్చ తరసా జంతూ న్నయంతీమపి,
యస్యా మానన నేత్ర హస్త చరణాద్యంగాని భూషారుచీ
రంభోజాన్యమలోజ్జ్వలం చ సలిలం సా భాతు పద్మావతీ. 5


అంభోరుహవాసిని ॥1॥ అంభోరుహాసన ప్రముఖాఖిల భూతానుశాసిని ॥2॥ అనవరతాత్మనాథ వక్షస్సింహాసనాధ్యాసిని ॥3॥ అంఘ్రి యుగావతారపథ సంతత సంగాహమాన ఘోర తరాభంగుర సంసార ఘర్మసంతప్త మనుజ సంతాప నాశిని ॥4॥ బహులకుంతల వదనమండల పాణి పల్లవరుచిరలోచన సుభగ కంధరా బాహువల్లికా జఘన నితంబ మండలమయ వితతశైవాల సంఫుల్ల కమలకువలయకంబుకమలినీ నాలోత్తుంగ విపులపులిన శోభిని ॥5॥ మాధవ మహార్ణవ గాహిని ॥6॥ మహితలావణ్య మహావాహిని ॥7॥ ముఖచంద్ర

సముద్యత ఫాలతలవిరాజమానకించి దుదంచిత సూక్ష్మాగ్ర కస్తూరీ తిలక
కూలసముద్భూత భీతి విశీర్ణ సముత్థితసమ్ముఖ భాగ పరిసరయుగల సరభస
విసృమర తిమిర నికర సందేహసందాయిస సీమంతకుంతలకాంతే ॥8॥ స్ఫటిక
మణిమయ కందర్ప దర్పణ సందేహ సందోహి సకల జన సమ్మోహిఫల
విమలావణ్య లలిత సతతముదిత ముదిత ముఖమండలే ॥9॥ మహిత ప్రమదిమ
మహిమ మందహాసాసహిష్ణు తదుదయ సముదిత క్లమోదీర్ణా రుణవర్ణ విభ్ర
మదవిడంబిత పరిణత బింబ విద్రుమ విలసదోష్ఠయుగళే ॥10॥ పరిహసిత
దరహసిత కోకనద కుందరద మంథరతరోద్గత్వర విసృత్వరకాంతివీచి కమనీ
యామందమందహాస వదనవదనే ॥11॥ సముజ్జ్వల తరమణి తర్జిత తరణి
తాటంక నిరాటంక కందలితకాంతి పూరకరంబిత కర్ణ శష్కులీవలయే ॥12॥
బహిరు పగతస్ఫు రణాధిగతాంతరంగణ భూషణగణవదన కోశసదన స్ఫటి
కమణిమయ భిత్తి శంకాంకురణ చణప్రతిఫలిత కర్ణపూరకర్ణావ తంసతాటంక
కుండల మండన విగ వినాయమాన విమలకపోలమండలే ॥13॥ నిజభ్రుకుటీ
భటీభూతత్ర్యక్షాష్టాక్ష ద్వాదశాక్ష సహస్రాక్ష ప్రభృతి సర్వసుపర్వ శోభన
భ్రూమండలే ॥14॥ నిటలఫలక మృగమదతిలకచ్ఛల విలోక కలోకవిలోచన
దోష విరచిత విదలనవదన విధుమండల విగలిత నాసికాప్రణాలికా నిగూఢ
విస్ఫురితానాసాగ్రస్థూలముక్తా ఫలచ్ఛలాభివ్యక్త వదనబిలవిలీన కంఠనాలికాంతః
ప్రవృత్తగ్రీవా మధ్యోచ్చభాగకృత విభాగ గ్రీవాగర్త వివిస్ఫురిత పృథుల విలసదు
రోజ శైలయుగల నిర్ఝర ఝరీభూత గంభీర నాభిహ్రదావగాఢ విలీన దీర్ఘ
తరపృథుల సుధాధారా ప్రవాహయుగల విభ్రమాధార విస్పష్ట వీక్ష్యమాణ
విశుద్ధ స్థూల ముక్తాఫలమాలా విద్యోతిత దిగంతరే ॥15॥ సకలాభరణ కలా
విలాసకృత జంగమ చిరస్థాయి సౌదామనీ శంకాంకురే ॥16॥ కనక రశ
నాకింకిణీ కలనాదిని ॥17॥ నిజ జనతాగుణ నిజపతినికట నివేదిని ॥18॥
నిఖిల జనామోదిని ॥19॥ నిజపతి సమ్మోదిని ॥20॥ మంథర తరమేహి ॥21॥
మందమిమమవేహి ॥22॥ మయి మన లధేహి ॥23॥ మమ శుభమవధేహి
॥24॥ మంగళమయిభాహి ॥25॥ అకుంఠ వైకుంఠ మహావిభూతి నాయకి ॥26॥
అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకి ॥27॥ శ్రీవేంకటనాయకి ॥28॥ శ్రీమతి
పద్మావతి ॥29॥ జయ విజయీభవ ॥30॥

జీయాప్ప్రీ వేంకటాద్రి ప్రభు వరమహిషీ నామ పద్మావతీ శ్రీ
జీయా వ్యాస్యాః కటాక్షామృతరసరసికో వేంకటాద్రే రధీశః
జీయాప్ప్రీ వైష్ణవాళీ హితకుమతకథావీక్షణై రేతదీయై
ర్జీయాచ్చ శ్రీశుకర్షేః పురమనవరతం సర్వ సంపత్సమృద్ధమ్. 6


శ్రీరంగ సూరిణేదం శ్రీశైలానంత సూరివంశ్యేన,
భక్త్యా రచితం గద్యం లక్ష్మ్యాః పద్మావతీ సమాదత్తామ్.

॥ శ్రీలక్ష్మీగద్యం సమ్పూర్ణమ్ ॥



T.T.D. Religious Publications Series No : 411

**Price : Rs. 5/-**



Published by Ajeya Kallam, I.A.S., Executive Officer,
T.T.Devasthanams, Tirupati and Printed at T.T.D. Press, Tirupati.